بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 19

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**09 మే 2019, 03 రమజాన్ 1440, హి.ఖ, 09 హి్జ్రత్ 1398, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلۡ اِنَّ الۡفَضۡلَ بِیَدِ اللّٰہِ ۚ
یُؤۡتِیۡہِ مَنۡ یَّشَآءُ ؕ
وَاللّٰہُ وَاسِعٌ عَلِیۡمٌ ○
یَّخۡتَصُّ بِرَحۡمَتِہٖ مَنۡ یَّشَآءُ ؕ
وَاللّٰہُ ذُو الۡفَضۡلِ الۡعَظِیۡمِ ○

నీవు ఇట్లనుము " నిశ్చయముగా అనుగ్రహమంతయు అల్లాహ్ చేతిలో యున్నది. ఎవడిని అతడు ప్రేమించునో అతనికి ఇచ్చును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు. "

తన అనుగ్రహము కొరకు కోరిన వానిని అతడు ఎన్నుకొనును. అల్లాహ్ సకల ఔదార్యములకు సేవధి.

(ఆలే ఇమ్రాన్: 74-75)

**మొత్తానికి పవిత్ర ఖుర్ఆన్ ఎంతో శక్తి వంతమైన ధార్మికతతో కూడిన మార్గాలను ఎంచుకున్నది. వివిధ వర్గాలకు చెందిన మానవులకు, పరిపరి ఆలోచనలు గల విభిన్న జాతుల సంరక్షణ కొరకు ఎన్నో విధానాలను చూపినది. ఒక మూర్ఖుడు, ఒక విద్యావంతుడు, ఒక తత్వవేత్త వంటి మొ॥ వారు జీవించుటకు జీవన సూత్రాలను బోధించినది. అన్ని వర్గాల వారి ప్రశ్నార్థకమైన జీవితాలకు సమాధానాల నిచ్చినది. ఏ ఒక్క వర్గపు సంస్కరణ విధానమును వదిలివేయలేదు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం సత్కార్యములు ఎంత గొప్పవిగా ఉండేవనగా అల్లాహ్ తాలా వాటిని పొగుడుటకు లేదా వాటి ప్రత్యేకతలను వివరించుటకు ఎలాంటి నూతన పదాలను ఉచ్చరించలేదని పై సూక్తి ద్వారా తెలుస్తుంది. పదాలు లభించేవి. కాని ఉద్దేశపూర్వకముగానే ఉచ్చరించలేదు. అనగా హుజూర్ (స) సత్కార్యముల ప్రాచుర్యం నూతనోత్తేజముల నుండి బాహ్యమైనవి. ఇలాంటి సూక్తి మరే ప్రవక్త విశిష్టతలో అవతరించలేదు. హుజూర్ (స) అంతరంగికములోనే స్వచ్ఛత, స్వాభిమానంలు గలవు. హుజూర్ (స) సత్కార్యములు అల్లాహ్ దృష్టిలో ఎంతో ప్రియమైనవిగా నిలిచెను. అందుకే తదుపరి తరాల వారు కృతజ్ఞత పూర్వకముగా హుజూర్ (స)పై దరూద్ పంపాలని శాశ్వతమైన ఆదేశాన్ని జారి చేసెను. హుజూర్ (స) స్వచ్ఛత, స్థైర్యంను క్షుణ్ణముగా క్రింది నుండి పై వరకు పరిశీలించినచో వారికి సాటి ఎవరు లభించరు. హజ్రత్ మసీహ్ కాలంలో మసీహ్(అ) స్థైర్యం, ఆధ్యాత్మిక స్వచ్ఛత, స్వాభిమానంలు వారి అనుచరులపై ఎలాంటి ప్రభావంను చూపినాయి అని పరిశీలించినచో ఒక ఆటవికుడిని చక్కదిద్దడం ఎంత కష్టమో ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది. జీర్ణించుకపోయిన దురలవాట్లను మాన్పించడం ఎంతటి కష్టతరమో అర్థమవుతుంది. కాని మన పరిశుద్ధుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాశవికమైన వేలాది మానవజాతులను కూడ సన్మార్గంలో నడిపించి మహాత్ములుగా తీర్చిదిద్దిరి. అనేకులు తల్లులను, చెల్లలను కూడ గౌరవించే వారు కాదు. అనాథల సంపదను కాజేసేవారు, మృతుల ఆస్థులను కొల్లగొట్టే వారు. అనేకులు నక్షత్రాలను పూజించేవారు, మరికొందరు నాస్తికులుగా ఉండేవారు. మరి కొందరు ప్రకృతిని పూజించేవారు. అరబ్ అనబడే ఆ దీవి అన్ని ధర్మాల సమ్మేళనములకు ప్రతీకగా ఉండేది.

**పవిత్ర ఖుర్ఆన్‌యే పరిపూర్ణ మార్గదర్శకం:-**

అన్నిటి కంటే గొప్ప ప్రయోజనమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో అన్ని రకాల విద్యలు సమకూర్చబడ్డాయి. ప్రపంచములో గల అన్ని రకాల చెడు సాంప్రదాయాలను, దురాచారాలను రూపుమాపునట్టి సరైన బోధనలు ఇందులో గలవు. ఇది అల్లాహ్ తాలా యొక్క ఎంతో దూరదృష్టి ప్రవీణత, ఆధిక్యత.

ఎందుకనగా సంపూర్ణ గ్రంథము అవతరించి సంపూర్ణముగా సంస్కరించవలసి యుండెను. అందుకే దాని అవతరణ సమయంలో అవతరణకు అనుకూలమైనట్టి జబ్బులు కూడ ఉండవలెను. అప్పుడే అన్ని రకాల జబ్బులకు పూర్తి స్థాయిలో చికిత్స అందించబడేది. కావున ఈ దీవిలో అతి పురాతనమైనటువంటి జబ్బులు ఉండేవి. అవి వీరి తరువాత వచ్చు సంతానంలో గాని లేదా రాబోవు తరాలకు సంక్రమించునట్టి వివిధ రకాల ఆధ్యాత్మిక జబ్బులు. ఈ కారణం చేతనే పవిత్ర ఖుర్ఆన్ అన్ని శాస్త్రాలను పరిపూర్ణం చేసినది. ఇతర గ్రంథాలు అవతరించునప్పుడు ఇలాంటి జబ్బుల అవసరం, ఇలాంటి పరిపూర్ణ బోధనల ఆవశ్యకత ఏ మాత్రం లేకుండెను.

**నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అద్భుతం:-**

మన సంపూర్ణుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభములు ఎంతగా అవతరించినవనగా ఒకవేళ ఇతర అద్భుతాలన్నింటిని వదిలిపెట్టినను వారు (స) చేసిన సంస్కరణయే ఒక గొప్ప అద్భుతముగా చెప్పుకోవచ్చును. ఒకవేళ ఎవరైన హుజూర్ (స) అవతరించిన సమయంను, ఆ తరువాత వారు (స) పరలోకమును చేరుతున్న సమయంను క్షుణ్ణముగా అద్యయణం చేసినచో వారు(స) చేసిన ఈ సంస్కరణకు వారి ఉనికి ప్రభావమే ఒక గొప్ప అద్భుత కృత్యమని తప్పకుండా స్వీకరించెదరు. వాస్తవానికి ప్రవక్తలందరు గౌరవప్రదనీయులే. కాని ذٰلِکَ فَضۡلُ اللّٰہِ یُؤۡتِیۡہِ مَنۡ یَّشَآءُ (జుమఅ: 5)

ఒకవేళ ఆౘ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించక పోయినచో ప్రవక్తృత్వపు నిదర్శనమును ప్రక్కకు పెట్టుము, అసలు దేవుని అస్థిత్వపు నిదర్శనమే ఇంతటి స్పష్టముగా మనపై బహిర్గతమయ్యేది కాదు. హుజూర్ (స) బోధనల వలనే قُلۡ ھُوَ اللّٰہُ اَحَدٌ ○ اَللّٰہُ الصَّمَدُ ○ لَمۡ یَلِدۡ ۬ۙ وَلَمۡ یُوۡلَدۡ ○ وَلَمۡ یَکُنۡ لَّہٗ کُفُوًا اَحَدٌ ○ (ఇఖ్లాస్: 2-5) మనకు ఈ సత్యం తెలిసింది. ఒకవేళ తౌరాత్‌లో ఇలాంటి బోధనలు ఉన్నచో, ఖుర్ఆన్ మజీద్ కేవలం వాటిని విశ్లేషించినచో మరి క్రైస్తవుల ఉనికి ఎందుకు మిగిలి ఉంటుంది?.

**పవిత్ర ఖుర్ఆన్ అంతయు సత్యతతోనే నిండియున్నది:-**

మొత్తానికి పవిత్ర ఖుర్ఆన్ ఎంతో శక్తి వంతమైన ధార్మికతతో కూడిన మార్గాలను ఎంచుకున్నది. వివిధ వర్గాలకు చెందిన మానవులకు, పరిపరి ఆలోచనలు గల విభిన్న జాతుల సంరక్షణ కొరకు ఎన్నో విధానాలను చూపినది. ఒక మూర్ఖుడు, ఒక విద్యావంతుడు, ఒక తత్వవేత్త వంటి మొ॥ వారు జీవించుటకు జీవన సూత్రాలను బోధించినది. అన్ని వర్గాల వారి ప్రశ్నార్థకమైన జీవితాలకు సమాధానాల నిచ్చినది. ఏ ఒక్క వర్గపు సంస్కరణ విధానమును వదిలివేయలేదు. అది ఎంతో సున్నితమైన సమయం. అందుకే ఇలా తెలుపబడెను. فِیۡہَا کُتُبٌ قَیِّمَۃٌ (బయ్యినా: 4) అనగా ఇందులో సత్యతతో కూడిన పుస్తక పత్రములు గలవు. కావున ఇది ఎంతటి శుభప్రదమైన గ్రంథము. ఈ గ్రంథములో ఉన్నత స్థాయికి చేర్చునట్టి సామాగ్రియంతయు గలదు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపవాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఫదన్ లిల్లాహి తఆలా మిన్ సౌమి రమజాన్."** లేదా **" నవఅయితు బి సౌమిన్ ఫదన్ "** అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్ధతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్ధతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం ఆని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి. **" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్ఖిక అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసమే ఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంధ పరిమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్చవ్యాధి గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

# జుమా ప్రసంగము

నేడు ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ ఖిరాష్ బిన్ సిమ అన్సారి (రజి). వీరి తల్లి గారి పేరు ఉమ్మే హబీబ్. హజ్రత్ ఖిరాష్ (రజి)కు సల్మా, అబ్దుర్రహ్మాన్, ఆయిషా అనే ముగ్గురు పిల్లలు గలరు. హజ్రత్ ఖిరాష్ (రజి) బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ రోజున వీరికి పది గాయాలైనవి. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుభవజ్ఞులైన విల్లుకారులలో ఒకరిగా పరిగణించబడేవారు.

ప్రస్తావించబడనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ అబూ హన్న మాలిక్ బిన్ అమ్రూ (రజి). వీరి ఉర్ఫ్ అబూహన్న కాగా మాలిక్ బిన్ అమ్రూ వీరి పేరు. ముహమ్మద్ బిన్ అమ్రూ వాఖిదీ వీరి(రజి)ని బద్రీ అనుచరులలో పరిగణించినారు.

ప్రస్తావించబడనున్న మూడవ అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ బిన్ సాలబ (రజి). అబూ ముహమ్మద్ వీరి ఉర్ఫ్ కాగా, బైఅతె అఖ్బలో పాల్గొన్న 70 మంది అన్సార్‌లలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ బిన్ సాలబ కూడ ఒకరు. వీరు (రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. మక్కా విజయము సందర్భమున బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ పతాకము వీరి చేతిలో యుండెను.

ప్రస్తావించబడనున్న నాలుగవ అనుచరుని పేరు హజ్రత్ మఆజ్ బిన్ అమర్ బిన్ జమూహ్(రజి). వీరు బైఅతె ఉఖ్బా సానియలో, బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొన్నారు. వీరి తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు. వారు ఉహద్ యుద్ధములో అమరులైరి.

జుమా నమాజ్ తర్వాత నేను గౌ॥ మలిక్ సుల్తాన్ హారూన్ ఖాన్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. వీరు ఇస్లామాబాద్‌లో 27 మార్చి తేదీన మృతి చెందిరి. اناللهوانااليهراجعون . వీరి పెద్ద కుమారులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తాలా గారి అల్లుడు కూడ.

సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 ఏప్రిల్ 2019 ( 06 షహాదత్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ ఖిరాష్ బిన్ సిమ అన్సారి (రజి). హజ్రత్ ఖిరాష్ (రజి) ఖజ్రజ్‌లోని బనూ హాషిమ్ వర్గమునకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు ఉమ్మే హబీబ్. హజ్రత్ ఖిరాష్ (రజి)కు సల్మా, అబ్దుర్రహ్మాన్, ఆయిషా అనే ముగ్గురు పిల్లలు గలరు. హజ్రత్ ఖిరాష్ (రజి) బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ రోజున వీరికి పది గాయాలైనవి. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుభవజ్ఞులైన విల్లుకారులలో ఒకరిగా పరిగణించబడేవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 425, హజ్రత్ ఖిరాష్ బిన్ సమ్మా (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

బదర్ యుద్ధములో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్లుడైన అబుల్ ఆస్‌ను హజ్రత్ ఖిరాష్ బంధించిరి. (సీరత్ ఇబ్నే హష్షామ్,పుట 312, అసర్ అబిల్ ఆస్ ఇబ్ను రబిఅ జౌజ్ జైనబ్ బిన్తె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009)

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరులు హజ్రత్ ఉబైద్ బిన్ తయ్యహాన్ (రజి) గారు. హజ్రత్ ఉబైద్ బిన్ తయ్యహాన్ గారి పేరును కొందరు చరిత్రకారులు అతీఖ్ బిన్ తయ్యహాన్ నభీ అనికూడ పేర్కొన్నారు. వీరి తల్లి గారి పేరు లైల బిన్తె అతీఖ్. వీరు (రజి) అబుల్ హైసమ్ బిన్ తహయ్య యొక్క సోదరులు.ఆపై వీరు బనీ అబ్దుల్ అష్‌ఆల్ వర్గమునకు మిత్రపక్షకులు. బైఅతె ఉఖ్బలో పాల్గొన్న 70 మంది అన్సార్‌లలో హజ్రత్ ఉబైద్ కూడ ఒకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని, హజ్రత్ మసూద్ బిన్ రబీని పరస్పరం సోదరులుగా చేసిరి. వీరు తమ సోదరుడు హజ్రత్ అబుల్ హైసమ్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. వీరిని అక్రమ బిన్ అబూజహల్ హతమార్చెను. మరొక కథనం ప్రకారం వీరు (రజి) సిఫ్ఫైన్ యుద్ధములో హజ్రత్ అలీ (రజి) వైపు నుండి పోరాడుతూ వీరమరణం పొందిరి. ఈ విషయంలో కొందరికి భిన్నాభిప్రాయములు గలవు. కాని ఈ రెండు కథనాలలో కలిగి ఉన్నటువంటి పోలిక ఏమిటనగా వీరు (రజి) అమరులైనారు. వీరి(రజి)కి హజ్రత్ ఉబైదుల్లాహ్ (రజి) మరియు హజ్రత్ అబ్బాద్ (రజి) అను ఇరువురు కుమారులు గలరు. తిబ్రీ ప్రకారం హజ్రత్ అబ్బాద్ (రజి) కూడ బదర్ యుద్ధములో పాల్గొను అదృష్టమును పొందినారు. హజ్రత్ ఉబేదుల్లాహ్ (రజి) యమామ యుద్ధంలో అమరులైనట్లు వారిని గూర్చిన కథనాలు లభిస్తున్నాయి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 342-343, అబుల్ హైసమ్ బిన్ తైహాన్ ఉబైద్ బిన్ తైహాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 153, అబ్బాద్ బిన్ ఉబైద్ పుట 521, ఉబైదుల్లాహ్ బిన్ ఉబైద్ బిన్ తైహాన్ పుట 529, ఉబైద్ బిన్ తైహాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

మరల ప్రస్తావించబడనున్న అనుచరుని పేరు హజ్రత్ అబూ హన్న మాలిక్ బిన్ అమ్రూ (రజి). వీరి ఉర్ఫ్ అబూహన్న కాగా మాలిక్ బిన్ అమ్రూ వీరి పేరు. ముహమ్మద్ బిన్ అమ్రూ వాఖిదీ వీరి(రజి)ని బద్రీ అనుచరులలో పరిగణించినారు. వీరి (రజి) పేరు విషయంలో కొన్ని బేధాభిప్రాయములు గలవు. మరి కొన్ని కథనాల ప్రకారం వీరి పేరు ఆమిర్ మరియు సాబిత్ బిన్ నుమాన్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరి ఉర్ఫ్ అబూ హన్నా లేదా అబూ హయ్యా గా కూడ పేర్కొనబడుతుంది. కాని ముహమ్మద్ బిన్ అమ్రూ వఖిదీ ఇలా తెల్పిరి. అబూ హబ్బా అనే ఉర్ఫ్ గల వారు ఇరువురు వ్యక్తులు గలరు. ఒకరు అబూ హబ్బా బిన్ ఘజియ బిన్ అమ్రూ కాగా మరొకరు అబూ హబ్బా బిన్ అబ్దే అమ్రూ అల్ మాజిని. ఈ ఇరువురు వ్యక్తులు బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. బదర్ యుద్ధంలో పాల్గొన్న వారిలో ఏ ఒక్కరి ఉర్ఫ్ అబే హబ్బా అని లేకుండెను. బదర్ యుద్ధంలో పాల్గొన్న వారిలో ఒకరి ఉర్ఫ్ అబూ హన్నా అని గలదు. ఈ

విషయంను ప్రస్తావిస్తూ మరల వారు కావున వారి ఉర్ఫ్ అబూ హన్నాయే అయి ఉంటుంది అని గట్టిగా తెల్పినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 365, అబూ హన్నా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట 63, అబూ హన్నాల్ అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

మరల ప్రస్తావించబడనున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ బిన్ సాలబ (రజి). వీరిని అబ్దుల్లాహ్ బిన్ జైద్ అని కూడ పిలుచేవారు. అబూ ముహమ్మద్ వీరి ఉర్ఫ్ కాగా, వీరి తండ్రి పేరు హజ్రత్ జైద్ బిన్ సాలబ. వీరు కూడ అనుచరులలో ఒకరుగా యుండిరి. వీరు అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ జుషమ్‌నకు చెందినవారు. బైఅతే అఖ్బలో పాల్గొన్న 70 మంది అన్సార్‌లలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ బిన్ సాలబ కూడ ఒకరు. వీరు (రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. మక్కా విజయము సందర్భమున బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ పతాకము వీరి చేతిలో యుండెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇస్లాంను స్వీకరించక ముందే అరబి వ్రాయడం వచ్చును. ఆ కాలంలో అరబ్‌లో వ్రాతలు వ్రాసేవారు చాలా తక్కువ మంది ఉండేవారు. చాలా తక్కువ సంఖ్యలో చదువుకున్న వారు ఉండేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ కుమారులు మదీనాలో స్థిరపడి పోయారు. వీరి(రజి)కి ముహమ్మద్ అనే ఒక కుమారుడు ఉండేవాడు. ఈ కుమారుడు వారి భార్యలలో ఒకరైన సఅదత్ బిన్త్ కులైబ ద్వారా జన్మించెను. వీరికి ఉమ్మే హుమైద అనే ఒక కుమార్తే కూడ గలదు. ఈ కుమార్తే తల్లి యమన్ దేశస్థురాలు.

వీరి(రజి)కి హురైస్ బిన్ జైద్ అనే ఒక సోదరుడు కూడ ఉన్నారు. వారు కూడ బద్రి అనుచరులలో ఒకరు. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 248, అబ్దుల్లాహ్ బిన్ జైదుల్ అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) వీరి (రజి)కు ఖురైబత్ బిన్ జైద్ అను ఒక సోదరి కూడ గలదు. వారు కూడ అనుచరురాల్లలో ఒకరు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 271-272, ఖురైబత్ బిన్త్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ అనే ఈ అనుచరునికి స్వప్నములో అజాన్ పదాలు నేర్పించబడెను. వీరు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయములు తెలుపగా, హజ్రత్ అబ్దుల్లాహ్ స్వప్నములో నేర్చుకున్న పదాలతో అజాన్ ఇవ్వాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్‌ను ఆదేశించిరి. ఈ సంఘటన మస్జిద్ నబ్వీ నిర్మాణము తర్వాత హిజ్రి ఒకటవ సం॥లో సంభవించినది. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 913, అబ్దుల్లాహ్ బిన్ జైద్, దారుల్ జీల్ బెహ్రూత్, 1992)

దీని వివరాలిట్లు గలవు. హజ్రత్ అబూ ఉమైర్ బిన్ అనస్ అన్సారి (రజి) (వీరు అన్సారులు) తమ చిన్నానల ద్వారా ఇట్లు ఉల్లేఖించిరి. వారిట్లు తెల్పిరి. నమాజ్ కొరకు ప్రజలను ఎలా సమావేశపర్చాలని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆలోచించిరి. నమాజ్ సమయమున ఒక పతాకము ఎగురవేయవలెను, తద్వారా ప్రజలు దానిని చూచినప్పుడు ఇతరులకు తెలుపుతారని హుజూర్ (స)కు సలహా ఇవ్వబడెను. కాని ఈ సలహా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నచ్చలేదు. మరల హుజూర్ (స) వద్ద శంఖారావంను (శంఖంను ఊదడంను) గురించి కూడ ప్రస్తావించబడెను. అందుకు హుజూర్ (స) ఇది యూదుల ఆచారమని తెలుపుచు దానిని కూడ ఇష్టపడకపోయిరి. మరల కథకుడు ఇలా తెలిపెను. మరల హుజూర్ (స) వద్ద బాకా (నాఖూస్) ఊదుటను గురించి ప్రస్తావించబడెను. కాని ఇది క్రైస్తవుల పద్ధతి అని చెప్పి హుజూర్ (స) ఈ సలహా పట్ల కూడ అయిష్టతను తెల్పిరి. తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇంటికి తిరిగి వెళ్ళిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విచారము వలన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌నకు కూడ చింత కలిగెను. వారు తమ ఇంటికి చేరుకున్న తర్వాత దుఆ చేయగా, అప్పుడు వారికి స్వప్నములో అజాన్ చూపబడెను. మరల హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) ఇట్లు తెలిపిరి. స్వప్నములో నేనొక వ్యక్తిని చూచితిని. అతని చేతిలో బాకా యుండెను. ఓ దైవ దాసుడా! నీవు ఈ బాకాను విక్రయిస్తావా? అని అడిగితిని. దీనితో నువ్వు ఏమి చేస్తావు? అని అతడు నన్ను ప్రశ్నించెను. మేము దీనితో నమాజ్ కొరకు ప్రజలను పిలుస్తాము అని నేను సమాధానమిచ్చితిని. దీని కంటే ఉత్తమమైన విషయము నేను నీకు తెలుపనా? అని అతడనెను. తప్పక చెప్పగలవని నేను అంటిని. అనంతరం అతడు అజాన్ పదాలు చెప్పెనని హజ్రత్ అబ్దుల్లాహ్ తెలిపిరి.

اللہ اکبر اللہ اکبر۔ اللہ اکبر اللہ اکبر۔ اشہد ان لا الہ الا اللہ۔ اشہد ان لا الہ الا اللہ۔ اشہد ان محمد رسول اللہ ۔ اشہد
ان محمد رسول اللہ۔ حی علی الصلوۃ۔ حی علی الصلوۃ۔ حی علی الفلاح۔ حی علی الفلاح۔ اللہ اکبر اللہ اکبر۔ لا الہ الا اللہ۔

ఈ పదాల అనువాదము కూడ చదివి వినిపిస్తాను ఫలితముగా చిన్న పిల్లలకు, నూతన అహ్మదీయులకు ప్రయోజనం చేకూర్చును. మనం ప్రతి రోజు అజాన్‌ను వింటాము. కాని కొందరికి నేటికి ఆ అజాన్ పదాలకు అర్థం తెలియదు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు. ఇలా నాలుగు సార్లు పలుకవలెను. అల్లాహ్ తఆలా తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు కారని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఇలా రెండు సార్లు పలుకవలెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని కూడ నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఈ పదాలు కూడ రెండు సార్లు పలుకవలెను. అనంతరం حی علی الصلوۃ۔ నమాజ్‌నకు రాగలరు. నమాజ్ కొరకు రాగలరు. حی علی الفلاح۔ విజయము వైపు రాగలరు. విజయము వైపు రాగలరు. వీటిని కూడ రెండు రెండు సార్లు పలుకవలెను. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు. అని మరల రెండు సార్లు పలుకవలెను. చివరిగా لا الہ الا اللہ۔ అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు కారని పలుకవలెను.

వారింకా ఇట్లు తెలిపిరి. ఈ పదములు పలికిన తర్వాత ఆ వ్యక్తి నా కంటే కొంచెం వెనక్కి జరిగెను. నమాజ్ కొరకు నిలబడినప్పుడు మీరిట్లు అనగలరని చెప్పి అనంతరం తక్బీర్ పదాలను ఇట్లు పలికెను.

اللہ اکبر اللہ اکبر۔ اشہد ان لا الہ الا اللہ اشہد ان محمد رسول اللہ حی علی الصلوۃ
حی علی الفلاح قد قامت الصلوۃ قد قامت الصلوۃ اللہ اکبر اللہ اکبر لا الہ الا اللہ۔

ఇందులో కేవలం రెండు పదాలు మాత్రమే అజాన్ కన్న ఎక్కువగా గలవు. ఆ పదాలు ఖద్ ఖామతిస్సలాత్. నమాజ్ నిలబడింది. నమాజ్ నిలబడింది. మరల అవే పదాలు అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు, అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు.

వారింకా ఇట్లు తెలిపిరి. ఉదయం నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని నేను చూచినది తెలిపితిని. అల్లాహ్ కోరినచో ఇది నిజమైన స్వప్నం కావచ్చునని వారు సల్లల్లాహు అలైహి వసల్లం పలుకుచూ, నువ్వు బిలాల్ వెంట నిలబడి నువ్వు విన్నా పదాలు బిలాల్‌కు నేర్పించుము, ఫలితముగా అతడు ఆ పదాలనే అజాన్‌గా ఇచ్చును. అతడే ఎందుకనగా అతడు నీ కన్న ఎక్కువ గట్టిగా అజాన్‌ను నిచ్చును అని సూచించిరి. కావున నేను బిలాల్ వెంట నిలబడి, వారికి నేను చెప్పుచుండగా అదే విధముగా వారు అజాన్ ఇచ్చిరి. కథకుడు మరల ఇట్లు తెలిపెను. ఈ అజాన్ ఇచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ తమ గృహములో యుండి వినిరి. వారు తమ దుప్పటిని సరి చేసుకుంటూ బయలుదేరి ఇట్లనుచు వచ్చుచుండిరి. ఓ రసూలుల్లాహ్! మిమ్ములను సత్యముతో పంపిన దైవ సాక్ష్యముగా ఇతను వినిన పదాలనే నేను కూడ విన్నానని తెలిపిరి. ఇది విని సకల సంకీర్తనములు అల్లాహ్‌కే అని వారు సల్లం అనిరి. (సునన్ ఇబ్నే దావూద్, కితాబుస్సలాత్, బాబ్ బదఅ ఉల్ అజాన్ హదీస్ 498, బాబ్ కైఫల్ అజాన్ హదీస్ 499)

మరో కథనము ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలను విన్నప్పుడు ఈ విధముగానే సకల సంకీర్తనలు అల్లాహ్‌కే చెందును. ఈ పదాలు సత్యమైనవి అని తెలిపిరి. (జామే తిర్మిజి కితాబుస్సలాత్, బాబ్ మా జాఅ ఫి బదఅ ఉల్ అజాన్ హదీస్ 189)

దీని వివరణను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లోహజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి)గారు అనేక చారిత్రక పుటలను పరిశీలించి కొన్ని నూతన విషయాలను పేర్కొన్నారు. ఆ విషయాలను వారిట్లు తెల్పిరి.

“ అప్పటి వరకు నమాజ్ కొరకు అజాన్ గాని మరే విధమైన పిలుపుగాని లేకుండెను. అనుచరులు స్వయముగా సమయాన్ని చూసుకొని నమాజ్ కొరకు ఏకమయ్యేవారు. కాని ఈ విధానము మనస్సుకు సంతృప్తిని కల్గించడం లేదు. మస్జిద్-ఏ- నబ్వీ నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రజలను ఏ విధముగా నమాజ్ కొరకు ఏకం చేయాలి అనే ప్రశ్న మదిలో అశాంతిని రేకెత్తించ సాగెను. ఒక అన్సారి అనుచరుడు క్రైస్తవుల వలే బాకాను ఊదవలెనని సూచించగా, మరొక అనుచరుడు యూదుల వలే శంఖంను ఊదవలెనని సూచించెను. మరి కొందరు మరి కొన్ని సూచనలు ఇచ్చిరి. కాని హజ్రత్ ఉమర్ (రజి) మాత్రం నమాజ్ సమయంలో నమాజ్ కు సమయమైనదని ఎలుగెత్తిచాటుటకు ఒక వ్యక్తిని నియమించవలెనని సూచననిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూచనను ఇష్టపడిరి. (ఈ సూచనను హజ్రత్ ఉమర్ (రజి) అజాన్ కంటే పూర్వము నిచ్చిరి.) ఆపై హుజూర్ (స) హజ్రత్ బిలాల్ (రజి)ను ఈ బాధ్యతను నెరవేర్చుటకు నియమించిరి. కావున ఈ ఆదేశానుసారమే హజ్రత్ బిలాల్ (రజి) నమాజ్‌కు సమయం కాగానే అస్సలాతు జామిఅతున్ అని పిలుపునిచ్చేవారు. ఈ పిలుపు విన్న తరువాత ప్రజలు నమాజ్ కొరకు ఏకమయ్యేవారు. కేవలం నమాజ్ కొరకే కాకుండా మరే విషయంలోనైన ముసల్మానులను మస్జిద్‌లో సమావేశపర్చుటకు కూడ ఈ పదాలనే పిలుపునిచ్చేవారు. అలా కొంత కాలం గడిచిన తరువాత (పైన పేర్కొనబడిన ఘటన జరిగింది) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ అన్సారి అనే ఒక అనుచరునికి స్వప్నంలో ప్రస్థుతం ఇవ్వబడుచున్న అజాన్ పదాలు నేర్పించబడెను. ఫలితముగా ఆ అనుచరుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఆ అజాన్ పదాలను వినిపించి, నేను స్వప్నంలో ఒక వ్యక్తి అజాన్ కొరకు ఈ పదాలను పిలువడంను విన్నాను అని తెలిపిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్వప్నం దేవుని వైపు నుండి చూపించబడింది అని తెల్పుచూ బిలాల్ (రజి)కు ఈ పదాలను నేర్పించమని అబ్దుల్లాహ్ బిన్ జైద్‌ను ఆదేశించిరి. మరల వారు (రజి) ఇలా వ్రాసిరి. దైవికముగా హజ్రత్ బిలాల్ (రజి) మొదటి సారిగా ఈ పదాలను అజాన్‌గా పిలుపునిచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) త్వరత్వరగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! ఈ రోజు బిలాల్ ఇచ్చిన ఈ అజాన్ పదాలను ఉన్నవి ఉన్నట్లుగానే నేను కూడ స్వప్నంలో విన్నాను అని విన్నవించుకొనిరి. మరొక కథనములో ఈ విధముగా గలదు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అజాన్ పదాలను వినగానే ఈ విధముగానే దైవవాణి అందినదని తెల్పిరి. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుట 271-272, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ)

బషీర్ బిన్ ముహమ్మద్ తన తండ్రితో ఇలా ఉల్లేఖించిరి. అజాన్ పదాలను స్వప్నములో చూపబడిన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ తమ సంపదనంతయు దానము చేసిరి. వారి (రజి) వద్ద చివరికి ఏమియు లేకుండెను. ఉన్నదంతయు ధానధర్మాలు చేసిరి. వారు (రజి) మరియు వారి కుమారులు (రజి) ఇరువురు ఆ సంపదతోనే జీవనం గడిపేవారు. ఆ సంపదయే వారి భృతిగా యుండేది. తనకు ఉన్నటువంటి సంపదనంతయు వారు (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అంకితం చేసిరి. వారు (రజి) తమ సంపదను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అంకితం చేసిన తరువాత వారి తండ్రి హుజూర్ (స) వద్దకు చేరుకొని ఇలా విన్నవించిరి. ఓ రసూలుల్లాహ్! అబ్దుల్లాహ్ బిన్ జైద్ తన సంపదనంతయు సదఖగా చెల్లించెను. ఆ సంపదతోనే అతడు జీవితం గడిపేవాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌ను పిలిపించి, అల్లాహ్ తఆలా నిశ్చయముగా నీవు చేసిన నీ దానమును స్వీకరించెను. నీవు అల్లాహ్ కొరకు అంకితం చేసిన దానిని అల్లాహ్ స్వీకరించెను. కావున నీవు వారసత్వముగా ఈ ధనమును నీ తల్లిదండ్రులకు తిరిగి ఇచ్చివేయుము అని ఆదేశించిరి. అందుకు బషీర్ ఇట్లనిరి. అలా మేము ఆ ధనమును వారసత్వంగా స్వీకరించితిమి. అనగా తరువాత వారి పిల్లలు ఆ సంపదలో నుండి భాగాలను పొందిరి. (మఅరుఫతు స్సహాబ, అలి అబి నయీం అల్ అస్‌బాని, సంపుటి 3, పుట 149, అబ్దుల్లాహ్ బిన్ జైద్ హదీస్ 4172, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

ఒక సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గోర్లను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌నకు ప్రసాదముగా ఇచ్చిరి. దీని వివరాలిట్లు గలవు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ కుమారుడు ముహమ్మద్ ఇట్లు తెలిపిరి. వారి తండ్రి నబీ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా సందర్భమున మినా మైదానములో మన్‌హర్ అనగా బలిదానము చేసే చోట బలిదానము సమయమున ఉపస్థితులైయుండిరి. వారితో పాటు అన్సార్‌లోనే మరొకరుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బలిదానములను పంపిణి చేయగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌కు మరియు వారి వెంట ఉన్న అనుచరునికి ఇరువురికి ఏమియును లభించలేదు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కేశములు కత్తిరింపజేసిరి. వాటిని ప్రజలకు పంచి పెట్టిరి. అనంతరం తమ గోర్లను కత్తిరింపజేసిరి. వాటిని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌కు మరియు వారి వెంట వున్న అనుచరునికి ప్రసాదించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 406, అబ్దుల్లాహ్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ అయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒక వ్యక్తి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! దేవుని ప్రమాణం! నిశ్చయముగా మీరు నాకు నా ప్రాణాల కంటే గొప్పవారు. నిశ్చయముగా మీరు నాకు నా కుటుంబ సభ్యుల కంటే గౌరవప్రదనీయులు. నిశ్చయముగా మీరు నాకు నీ సంతానం కంటే ప్రియమైనవారు. నేను ఇంట్లో కూర్చొని మిమ్ములనే తలుచుకొనుచున్నాను. ఇంట్లో ఉండడం నాకు ఇష్టంలేక నేను మీ వద్దకు చేరుకున్నాను. నేను మిమ్ములను నా కన్నులారా చూస్తున్నాను. ఎప్పుడైతే నాకు నా మరణంను గూర్చి మీ మరణం గూర్చి ఆలోచన రాగానే నాకు ఒక ఆలోచన కల్గింది. మీరు స్వర్గంలో ప్రవేశించగానే మీరు ఇతర ప్రవక్తలతో పాటు ఉన్నత స్థానంలో ఆసీనులై పోతుంటారు. కావున నేను స్వర్గంలోకి చేరుకునే వరకు మీరు బహుశ అక్కడ ఉండరనే భయం నాకు పట్టుకుంది. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తికి ఎలాంటి సమాధానం ఇవ్వకుండిరి. చివరికి జిబ్రాయిల్ ఈ సూక్తితో పాటు అవతరించిరి. వమన్ యుతీ ఉ ల్లాహ వ రసూల ఫ ఉలాయిక మఅల్లజీన అన్‌అమల్లాహు అలైహిం మినన్నబియ్యీన వసిద్దిఖీన వ షుహదాఇ వస్సాలహీన (నిసా:70) అనగా అల్లాహ్‌కు, ఈ ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ వరములను పొందిన వారితో ఉందురు. (అనగా) ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసుకొన్నవారు, ధర్మమూర్తులు. వీరు పరమ స్నేహితులు. (తఫ్సీర్ ఇబ్నే కసీర్ సంపుటి 2, పుట 311, నిసా 69, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1998)

ఈ సూక్తిని మనం ఈ విషయానికి కూడ అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలన ధర్మశాస్త్ర గ్రంథరహిత ప్రవక్త స్థాయిని పొందగలమనే అంశంనకు నిదర్శనముగా ప్రవేశపెట్టెదము. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలన ఒక వ్యక్తి సత్యమూర్తుల స్థాయి నుండి ప్రగతి చెందుచూ ప్రవక్తృత్వ స్థాయికి చేరుకొనవచ్చును. మొత్తానికి ఎలాంటి ప్రవక్తృత్వమైన అనగా ధర్మ శాస్త్ర రహిత ప్రవక్తృత్వమే అయినా కూడ అది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వంలో లభించినను దానిని ఎంతో గొప్ప స్థాయిగా చెప్పు కోవచ్చును. అల్లాహ్ తాలా కోరుకున్న వారికే ఈ స్థాయిని ప్రసాదించును. అంతేగాకా అవతరించబోవు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి

కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నబియుల్లాహ్ అనే పదాలను ఉచ్చరించిరి. (సహి ముస్లిం కితాబుల్ ఫితన్ వ ఇష్రాతు స్సఅత్, బాబ్ జికరుద్దజాల్ వ సిఫతు వ మఅఉ, హదీస్ 2937)

ఇందువలనే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో ధర్మశాస్త్ర రహిత ప్రవక్తగా చెప్పుకుంటాము. ఇలా భావించుకోవడం వలన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖత్మేనబువ్వత్ స్థాయికి ఎలాంటి నష్టం వాటిల్లదు. పైగా ఇలా భావించడం వలన హుజూర్ (స) స్థాయి మిక్కిలి పెరుగుతుంది. నేడు ఒకవేళ ప్రవక్తృత్వం లభించదలచినచో కేవలం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంతోనే లభించును. ఈ అర్థాన్ని కేవలం మనమే కాకుండా పూర్వకాలపు పండితులు కూడ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఇమాం రాఘిబ్ కూడ ఈ అర్థాన్నే అనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ధర్మశాస్త్ర రహిత ప్రవక్తల పరంపర హుజూర్ (స) శిష్యరికంలో కొనసాగునని తెల్పినారు.

(తఫ్సీరుల్ బహరుల్ ముహీత్ భాగం 3, పుట 299, నిసా 69, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2010)

మొత్తానికి ఈ సూక్తి ప్రస్తావనలో ఈ విషయాన్ని కూడ నేను మీ ముందు తెల్పినాను. ఫలితముగా అందరికి ఈ విషయం అర్థమవుతుంది.

అల్లామా జర్ఖాని ఇట్లు వ్రాసిరి. అనేక తఫ్సీరు గ్రంథాలలో ఈ సంఘటన పొందుపర్చబడింది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిస అయిన హజ్రత్ సుఅబాన్ (రజి)ను గూర్చి ఈ సంఘటన గలదు. అదే విధముగా తఫ్సీర్ యన్బూఉల్ హయాత్‌లో ముఖాతిల్ బిన్ సులైమాన్ ఆధారముగా ఈ సంఘటన పేర్కొనబడింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) స్వప్నంలో అజాన్ పదాలను విన్నారు. అల్లామా జర్ఖాని ఇట్లు వ్రాసిరి. ఒకవేళ ఈ విషయము సత్యమే అయినచో బహుశా ఇరువురు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విషయంను గూర్చి ప్రస్తావించవచ్చును. ఫలితముగా ఈ సూక్తి అవతరించవచ్చును. అంతేగాకా అనేక కథనాల ద్వారా తెలియునదేమనగా ఈ విషయంను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో అనేకులు ప్రస్తావించి ఉండవచ్చును. (షరఅ జర్ఖాని, అలల్ మవాహిబ్, అల్ లదునియత్, భాగం 12, పుట 417-418, ఖాతమతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996).

పైన పేర్కొనబడిన విషయమే గాకుండా తఫాసీరులలో హజ్రత్ సుఅబాన్ సంఘటన కూడ ఇతర పదాలలో పేర్కొనడం జరిగింది. ఆ ఘటన వివరాలు ఈ విధముగా గలవు. హజ్రత్ సుఅబాన్ (రజి)కు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల చాల అభిమానం ఉండేది. హుజూర్ (స)తో దూరముగా ఉండుటను వారు ఇష్టపడేవారుకాదు. ఒకరోజు వారు (రజి) ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో హాజరు కాగా వారి రంగులో మార్పు వచ్చినది. పైగా వారి ముఖంలో ఏదో బాధ ఉన్నట్లు కనిపించసాగెను. అందుకు ఏ కారణం చేత నీ ముఖపు రంగు మారినది? అని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడిగిరి. అప్పుడు సుఅబాన్ (రజి) ఓ రసూలుల్లాహ్! నాకు ఎలాంటి జబ్బులేదు, ఎలాంటి బలహీనత లేదు, నేను మిమ్ములను చూడలేదనే బాధ ఒక్కటే నాలో గలదు. అనగా కొంత కాలంగా నేను మిమ్ములను చూడలేకపోయాను. అందుకే నేను మిమ్ములను చూడనంత వరకు నాలో చాలా భయాందోళనలు కల్గినాయి. ఈ విధముగానే నాలో పరలోక ఆలోచనలు కలుగగా నేను మిమ్ములను అక్కడ చూడలేక పోవచ్చునని నాలో మరల మిక్కిలి ఆందోళన కల్గింది. ఎందుకనగా మీరు ఇతర ప్రవక్తలతో ఉన్నత స్థాయికి చేరుకుందురు. ఒకవేళ నేను స్వర్గములో ప్రవేశించినను మీ స్థాయి కన్న నా స్థాయి చాలా తక్కువగా ఉండును. ఒకవేళ నేను స్వర్గంలోకి ప్రవేశించనిచో ఇకపై నేను ఎన్నడు మిమ్ములను చూడలేకపోవుదును. (తఫ్సీరుల్ బఘ్వి, భాగం 1, పుట 450, నిసా 69, ఇదారత్ తాలిఫాత్ అష్రఫియా ముల్తాన్ పాకిస్తాన్ 1425హిజ్రి)

అల్లామా జర్ఖాని మరల ఇట్లు వ్రాసిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ తమ తోటలో పని చేయుచుండగా వారి కుమారుడు వారి వద్దకు వచ్చి నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించారని సమాచారమందించెను. బదులుగా వారు (రజి) ఇట్లనిరి. اللهم اذهب بصري حتى لا ارى بعد حبيبي محمد احدا అనగా ఓ నా అల్లాహ్! నువ్వు నా చూపును తిరిగి తీసుకో. తద్వారా నేను నా ప్రియతముడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను తప్ప మరెవరిని చూడకూడదు. మరల జర్ఖాని ఇట్లనిరి. అనంతరం వారి చూపు మందగించడం మొదలయ్యెను. తుదకు వారు అంధులుగా మారిరి. (షరహ్ జర్ఖాని అలల్ మవాహిబ్ అల్ లిదునియత్‌భాగం 9, పుట 84-85, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

వారి (రజి) మరణం గూర్చి ఇలా వ్రాసిరి. అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) మరణం విషయంలో భిన్నాభిప్రాయములు గలవు. కొందరు ఉహద్ యుద్ధంలో అమరులైనారని పేర్కొనగా అనేకులు మాత్రం వారు (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి అన్ని యుద్ధాలలో పాల్గొన్నారని పేర్కొన్నారు. వారు (రజి) హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలోని చివరి కాలములో అనగా హిజ్రి 32వ సంIIలో వీరు 64 సంవత్సరముల వయసులో మదీనాలోనే మృతి చెందిరి. ఒకవేళ వారి చూపు మందగించు ఘటనను పరిగణలోకి తీసుకున్నచో వారు హజ్రత్ ఉస్మాన్ (రజి) కాలంలో మృతి చెందినట్లు నిర్ధారించబడును. ఆ సమయంలో వారికి 64 సంవత్సరాల వయస్సు గలదు. వీరి జనాజ నమాజ్ (అంత్యక్రియ ప్రార్థన) హజ్రత్ ఉస్మాన్ చదివించిరి. (అల్ ముస్తద్రికుల్ అలా సహి అయిన్ లిల్ హాకిమి, సంపుటి 5, పుట 266, కితాబుల్ ఫరాయిజ్, హదీస్ 8187, దారుల్ ఫికర్ 2001)

మరల ప్రస్తావించబడనున్న అనుచరుని పేరు హజ్రత్ మఆజ్ బిన్ అమర్ బిన్ జమూహ్(రజి). హజ్రత్ మఆజ్ బిన్ అమర్ బనూ ఖజ్రజ్‌లోని బనూ సల్మా శాఖకు చెందినవారు. వారు బైఅతె ఉఖ్బా సానియలో, బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొన్నారు. వీరి తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు. వారు ఉహద్ యుద్ధములో అమరులైరి. వీరి తల్లి పేరు హింద్ బిన్తె అమర్. మూసా బిన్ ఉక్బా, అబూ మఅషర్, ముహమ్మద్ బిన్ అమ్రూ వఖ్ది దృష్టిలో వారి (రజి) సోదరుడు ముఅవ్విజ్ బిన్ అమ్రూ కూడ బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరి (రజి) భార్యపేరు సుబైఅత్ బిన్తె అమ్రూ. సుబైఅత్ బిన్తె అమ్రూ బనూ ఖజ్రజ్ తెగకు చెందిన బనూ సాయిదా వర్గానికి చెందినవారు. వీరి ద్వారా హజ్రత్ మఆజ్ బిన్ అమ్రూ (రజి) గారికి అబ్దుల్లాహ్ అను ఒక కుమారుడు, ఉమ్మే మోఅపిదా అనే ఒక కుమార్తె జన్మించిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 426-427, మఆజ్ బిన్ ఉమ్రూ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ మఆజ్ బైఅతె అఖ్బా సానియాలో పాల్గొనిరి. కాని వారి తండ్రి అమర్ బిన్ జమూహ్ తమ అన్యారాధన విశ్వాసాలను చాలా గట్టిగా ఆచరించేవారు. సీరత్ ఇబ్నె హష్షామ్‌లో హజ్రత్ మఆజ్ తండ్రి ఇస్లాం స్వీకరణ సంఘటన ఇట్లు వ్రాసియున్నది. నేను వారి సంఘటనను గూర్చి తెల్పి బహుశా ఒక సంవత్సరము అవుతుంది. బైఅతె అఖ్బా సానియాలో పాల్గొన్న అనుచరులు మదీనా తిరిగి వచ్చిన తర్వాత చాలా చక్కగా ఇస్లాం ప్రచారమును ప్రారంభించిరి. వారి జాతిలో అప్పటికి కొందరు పెద్దలు అన్యారాధన ధర్మమునే ఆచరించుచుండిరి. వారిలో అమర్ బిన్ జమూహ్ కూడ ఒకరు. అమ్రూ బిన్ జమూహ్ కుమారుడు హజ్రత్ మఆజ్ బిన్ అమ్రూ(రజి) బైఅత్ ఉక్బా సానియాలో పాల్గొనిరి. ఆ సమయంలో వీరు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముపై బైఅత్ చేసిరి. అమ్రూ బిన్ జమూహ్ బనూ సల్మా నాయకులలో ఒకరు. వారి పెద్దలలో వీరు ఒకరు. వారు తమ గృహములో కర్రతో చేసిన ఒక విగ్రహాన్ని ప్రతిష్టించుకొనెను. పూర్వకాలంలో పెద్దలు ఇలాగే ప్రతిష్టించుకునేవారు. ఆ విగ్రహాన్ని మనాత్ అనే పిలుచుకునేవారు. దానిని తమ అరాధ్యదేవతగా ప్రతిష్టించుకొని దానికి పూజలు చేసేవారు. అందముగా అలంకరించేవారు. ఉక్బా సానియాలో బనూ సల్మా తెగకు చెందిన కొందరు నవ యువకులు ఇస్లాంను స్వీకరించినారు. వారిలో హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి)

మరియు అమ్రూ బిన్ జమూహ్ కుమారుడు హజ్రత్ మఆజ్ బిన్ అమర్ బిన్ జమూహ్ (రజి) కూడ గలరు. ఈ నవయువకులు అక్బా సానియాలో పాల్గొని ఇస్లాంను స్వీకరించిరి. వీరు రాత్రివేళలో అమర్ బిన్ జమూహ్ విగ్రహాలయములో ప్రవేశించిరి ఆ విగ్రహమును ఎత్తుకెళ్ళి, దానిని బనూ సల్మాకు చెందిన చెత్త బావిలో పడేసేవారు. ఉదయం అమర్ నిద్ర లేవగా మా ఆరాధ్యదైవములతో ఎవరు ఇలా శత్రుత్వము ప్రదర్శించినారో వారు నాశనమగుదురు గాక! అని శపించి, అనంతరం వారు దానిని వెతికి వెతికి దొరకబట్టుకొనిరి, దానిని కడిగి, శుభ్రపరచుకొనేవారు. ఆ తరువాత, అల్లాహ్ ప్రమాణముగా! నీతో ఎవరు ఇలా ప్రవర్తించినారో నాకు తెలిస్తే అతణ్ణి నేను తప్పక అవమానపరుస్తాను అని ప్రకటించేవాడు. అలా ప్రతి రోజు రాత్రి వేళలో అమ్రూ బిన్ జమూహ్ నిద్రకు ఉపక్రమించుకోగానే వారి కుమారులు మరల అలాగే చేసేవారు. ఉదయం కాగానే అమ్రూ నిద్రలేచేవాడు, అనంతరం మా ఆరాధ్యదైవములతో ఎవరు ఇలా శత్రుత్వము ప్రదర్శించినారో వారు నాశనమగుదురు గాక! అని శపించి, అనంతరం వారు దానిని వెతికి వెతికి దొరకబట్టుకొనిరి, దానిని కడిగి, శుభ్రపరచుకొనేవారు. ఇలా చాలా రోజుల వరకు ఈ పరంపర కొనసాగుతూనే ఉండేది. ప్రతిరోజు అమ్రూ బిన్ జమూహ్ తన విగ్రహాన్ని చెత్తబావిలో నుండి బయటికి తీసి, దానిని శుభ్రముగా కడిగి, తమ ఖడ్గమును దాని మెడకు వ్రేలాడదీసి, ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! నిశ్చయముగా నీతో ఇలా ఎవరు చేస్తున్నారో నాకు తెలియదు. నీలో ఏమైనా శక్తి యున్నచో నీవే అతణ్ణి నివారించుము. ఈ ఖడ్గము నీ వద్దనే యున్నది. విగ్రహం వద్ద అమ్రూ బిన్ జమూహ్ ఖడ్గంను పెట్టెను. సాయంత్రం కాగానే అమ్రూ నిద్రపోయెను. వారి కుమారుడు గల ఆ యువకుల బృందం మరల ఆ విగ్రహముతో అలాగే వ్యవహరించిరి. వారు ఆ విగ్రహం మెడలో ఉన్నటు వంటి ఖడ్గమును తీసి ప్రక్కకు పెట్టి ఒక కుక్క కళేబరమునకు ఆ విగ్రహాన్ని కట్టివేసి, బనూ సల్మాకు చెందిన ఒక పాడుబడిన బావిలో పడవేసిరి. అందులో చెత్త చెదారంను వేసేవారు. ఉదయం అమర్ బిన్ జమూహ్ లేచి చూడగా తాను ప్రతిష్టించిన చోట ఆ విగ్రహము కనిపించలేదు. అనంతరం వారు దానిని అన్వేషించగా, ఒక కుక్క కళేబరముతో ఆ విగ్రహము కట్టి ఒక బావిలో పడేసినట్లు వారు చూచిరి. వారు ఈ దృశ్యంను చూడగానే వాస్తవము వారికి అవగతమయ్యెను. వారి జాతి ముస్లిములు కూడ వారికి ఇస్లాం సందేశమందించిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు ఇస్లాం స్వీకరించిరి.

(సీరతున్నబువ్వత్ ఇబ్నే హష్షామ్, పుట 207-208, దారుల్ ఇబ్నే జజమ్ బెహ్‌రూత్ 2009)

ఇబ్నే హష్షామ్ సీరత్‌లో ఈ విధముగా లిఖించబడింది. ఆ విగ్రహము ఖడ్గంతో కూడ తనను తాను కాపాడుకోలేక పోయింది. ఇలాంటి విగ్రహాన్ని పూజించడం వలన నాకు ప్రయోజనం ఏమిటి? అని ఆలోచించెను.

హజ్రత్ మఆజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) అబూజహల్‌ను హతమార్చినవారిలో ఒకరు. ఈ విషయం బుఖారిలో ఈ విధముగా లిఖించబడింది. స్వాలెహ్ బిన్ ఇబ్రాహీం తమ తాతగారైన హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌తో ఈ విధముగా ఉల్లేఖించిరి. వారిట్లు తెల్పిరి. బదర్ యుద్ధమునకు సైన్యం వరుసలో నిలబడింది. నేను నా చుట్టు ప్రక్కల చూడగా నా ఇరువైపు అన్సార్ వర్గమునకు చెందిన ఇద్దరు యువకులు నిలబడి యుండిరి. వారు పిన్నవయస్సు వారు. వారి కంటే ధైర్యశాలులు, గొప్పవారి మధ్యలో ఉన్నచో ఎంత బాగుండును అని నేను భావించుకోసాగితిని. ఇంతలోనే వారిలో ఒకరు నన్ను కదిలిస్తూ పిన్నాన్న అబూ జహల్‌ను నీవు గుర్తించెదవా? అని అడిగెను. అందుకు నేను అవును గుర్తించెదను, కుమారులారా! అని సమాధానమిస్తూ, కాని అతనితో మీకు పని ఏమిటి? అని నేను ప్రశ్నించితిని. అందుకు ఆ యువకుడు ఇలా సమాధానమిచ్చెను. అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడని నాకు తెలిసింది. తన చేతిలో నా ప్రాణాలు ఉన్నటు వంటి దేవుని సాక్షిగా ప్రమాణం! ఒకవేళ అతడు నాకు తెలిసినచో మా ఇరువురిలో అతని ప్రాణాలు పోకుండానే నా కన్నులు అతని కన్నుల నుండి దృష్టిని మరల్చుకోజాలవు. ఇందుకు సమయం కూడ నిర్ణయించబడింది. ఆ సమాధానం విని నేను చాలా ఆశ్చర్యపోయాను. ఇంతలోనే మరొక యువకుడు నన్ను కదలిస్తూ అదే విధముగా ప్రశ్నించెను. కొద్ది సమయంలోనే నేను అబూ జహల్‌ను సైన్యంలో తిరుగుచుండగా చూశాను. వెంటనే ఆ యువకులతో చూడండి అతడే మీ ప్రత్యర్థి. ఇతనిని గూర్చి మీరు నన్ను అడిగారు అని నేను వారికి అతనిని చూపించాను. అంతే వెంటనే ఆ ఇరువురు నవయువకులు తమ ఖడ్గాలను తీసుకొని అతనిపై దాడిచేసిరి. ఆ ఇరువురు అతనిని హతమార్చిరి. ఆ తరువాత వారు ఇరువురు తిరిగి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని హుజూర్ (స)కు సమాచారం అందించిరి. అందుకు హుజూర్ (స) మీలో ఎవరు అతనిని హతమార్చినారు అని ప్రశ్నించిరి. ఇరువురు ఒకేసారి నేనే అతనిని హతమార్చానని సమాధానమిచ్చిరి. అందుకు హుజూర్ (స) మరల వారితో మీరు మీ ఖడ్గములను తుడిచి శుభ్రం చేసుకున్నారా? అని ప్రశ్నించిరి. అందుకు వారు లేదని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) ఆ ఖడ్గములను చూసి మీరు ఇరువురు అతనిని హతమార్చినారు, కావున అతని యుద్ధ సామాగ్రి మీ ఇరువురికి చెందును అని తీర్పునిచ్చిరి. ఆ ఇరువురి పేర్లు మఅజ్‌యే. అనగా ఒకరు హజ్రత్ మఅజ్ బిన్ అఫ్రా (రజి) కాగా మరొకరు హజ్రత్ మఅజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి).

(సహి బుఖారి, కితాబ్ ఫరాయిజ్ ఖమ్స్, బాబ్ మన్ లం యక్‌మిస్‌ల్ అస్‌లాబ్ హదీస్ 3141)

గతంలో కూడ నేను ఒకసారి ముఅజ్ మరియు ముఅవ్వజ్‌ల సంఘటనలను గూర్చి ప్రస్తావించాను. కావున ఇక్కడ అనుమానం కూడ రావచ్చును. అందుకే అతని హత్యోదాంతం వివిద హదీస్ పుస్తకాలలో, జీవిత గ్రంథాలలో పేర్కొన్న విధముగా, మరియు బుఖారి కథనాలలో పేర్కొన్న విధముగా చూసినచో ఈ సంఘటన ఈ విధముగా గలదు. హజ్రత్ ముఅజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) మరియు హజ్రత్ ముఅజ్ బిన్ అఫ్రా (రజి) ఇరువురు కలసి అబూ జహల్‌పై దాడి చేసి అతనిని హతమార్చెను. కాని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) మాత్రం అబూ జహల్ తలను కోసుకొని వచ్చెను. మరొక చోట ముఅజ్ మరియు ముఅవ్వజ్‌ల పేర్లు పొందుపర్చబడెను. ఇవియే గాకుండా బుఖారిలో మరొక కథనములో ఈ విధముగా గలదు. అబూజహల్‌ను అఫ్రాకు చెందిన ఇరువురు కుమారులు మఅజ్ మరియు ముఅవ్వజ్ హతమార్చిరి. ఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) వెళ్ళి అతని తలను కోసుకొని వచ్చెను. కావున బుఖారి కథనములో ఆ విషయం ఈ విధముగా వివరముగా గలదు.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధంలో అబూ జహల్ ఏ స్థితిలో ఉన్నాడో






ఎవరు తెలుసుకొని వచ్చెదరు? అని ప్రకటించిరి. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) అబూ జహల్ వద్దకు చేరుకోగా, అక్కడ అఫ్రాన్ ఇరువురు కుమారులు మఅజ్ మరియు ముఅవ్వజ్‌లు తమ ఖడ్గాలతో అబూజహల్‌పై దాడి చేసిరి. ఫలితముగా అతడు మరణించుటకు సిద్ధముగా ఉండెను. హజ్రత్ ఇబ్నే మస్‌వూద్(రజి) నీవు అబూజహల్ వా? అని ప్రశ్నించెను. హజ్రత్ ఇబ్నే మస్‌వూద్ (రజి) మరల ఇట్లనిరి. ఆ ఇరువురు అబూజహల్ గడ్డమును పట్టుకొనిరి. అది చూసి అబూ జహల్ ఇట్లనెను. నా కంటే గొప్పవారి నెవరినైన మీరు హతమార్చినారా? లేదా నా కంటే గొప్పవారి నెవరినైన మీ జాతివారు హతమార్చినారా? అని ప్రశ్నించెను. (సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతల్ అబి జహల్ హదీస్ 3962).

ఈ రెండు కథనాలు బుఖారిలోనే లభిస్తాయి. మఅజ్ అనే రెండు పేర్లు ఆ కథనాలలో వచ్చును. ఒక చోట మఅజ్ మరియు ముఅవ్వజ్ అనే పేర్లు వచ్చును. మరొక చోట ఇరువురి తండ్రుల పేర్లు వేరువేరుగా వచ్చును. మరొక చోట ఒకే తండ్రి యొక్క ఇరువురు కుమారులని పేర్కొనడం జరిగింది.

హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ గారు అబూజహల్ హంతకుల గురించి గల విభేదమును పరిష్కరించుచు ఇట్లు వ్రాసిరి. కొన్ని కథనములలో అఫ్రా యొక్క ఇద్దరు కుమారులు మవూజ్, మఆజ్ దాడి చేసి అబూజహల్‌ను కొన ఊపిరికి చేర్చగా, అనంతరం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అతని తలను మొండెంతో విడదీసిరి. ఇమామ్ ఇబ్నె హజర్ ఒక ఆలోచనను వ్యక్తపరచిరి. అనగా మఆజ్ బిన్ అమర్, మఆజ్ బిన్ అఫ్రా తర్వాత మవూజ్ బిన్ అఫ్రా కూడ వారిపై దాడి చేసి యుండవచ్చును. (సహి బుఖారి సంపుటి 5, పుట 491, అనుబంధం. ఉర్దూ అనువాదం, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా)

అందుకే మొదటి రెండు కథనములలో ఆ ఇద్దరు సోదరుల ప్రస్తావన లభించును. రెండో కథనములో ఇద్దరు విభిన్న వ్యక్తుల ప్రస్తావన గలదు. షరహ్ ఫత్హుల్ బారీలో ఈ ముగ్గురు కూడ పాల్గొని వుండవచ్చునని వ్రాసి యున్నది. అల్లామా బద్రొద్దీన్ అయిని అబూజహల్ హంతకులను పరిష్కరిస్తూ ఇలా వ్రాసిరి. అబూజహల్‌ను హజ్రత్ మఆజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) మరియు హజ్రత్ ముఅజ్ బిన్ అఫ్రా (రజి), హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) కలసి హతమార్చిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ అతని తలను నరికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొని వెళ్ళిరి.

(ఉమ్దతుల్ ఖారి, సంపుటి 17, పుట 120, దారుల్ హయా అత్తారసుల్ అరబి, బెహరూత్ 2003).

అల్లామా బద్రొద్దీన్ అయిని మరల ఈ విషయమును గూర్చి మిక్కిలి ఈ విధముగా తెల్పుచూ వ్రాసిరి. సహి ముస్లింలో ఈ విధముగా గలదు. అబూ జహల్‌ను హతమార్చిన ఇరువురిలో ఒకరు మఅజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) కాగా మరొకరు ముఅజ్ బిన్ అఫ్రా (రజి). ముఅజ్ బిన్ అఫ్రా గారి తండ్రి పేరు హారిస్ బిన్ రిఫాఅ. వారి తల్లి పేరు అఫ్రా. వీరి తల్లిగారు అఫ్రా ఉబైదహ్ బిన్ సాలబ నజారియా కుమార్తె. అదే విధముగా బుఖారి కితాబుల్ జిహాద్‌లో బాబ్ మన్ లం యక్‌మిసిల్ అస్‌లబ లో అబూ జహల్ కాలిని నరికి క్రింద పడవేసినది హజ్రత్ మఅజ్ బిన్ అమ్రూ అని పేర్కొనబడింది. ఆ తరువాత ముఅవ్వజ్ బిన్ అఫ్రా అతనిపై దాడి చేసి అతనిని నేల మట్టం చేసినట్లు గలదు. కొన ఊపిరితో ఉండగా అతనిని వదిలివేయడం జరిగింది. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) అతనిపై కోతవేసి అతని తలను మొండం నుండి వేరు చేసెను.

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

మరల వీరిట్లు వ్రాసిరి. ఒకవేళ మీరు ఈ ఘటన మొత్తాన్ని ఒకే క్రమంలో పేర్కొనదలచినచో బహుశా అబూ జహల్‌ను ఆ ముగ్గురు కలసి హతమార్చినారని నేను తెల్పుదును. (ఉమ్దతుల్ ఖారి, సంపుటి 17, పుట 121-122, హదీస్ 3962, దారుల్ హయా అత్తారసుల్ అరబి, బెహరూత్ 2003).

జర్ఖానిలో మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) అబూజహల్‌ను కొన ఊపిరిలో ఉన్న స్థితిలో చూసెను. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) తన కాలిని అబూజహల్ మెడపై పెట్టి ఇట్లనెను. ఓ అల్లాహ్ శత్రువా! అల్లాహ్ నిన్ను అవమానించెను. అందుకు అబూ జహల్ ఎంతో గర్వముతో నేను ఎన్నడు అవమానించబడలేదు. నీవు నా కంటే గొప్పవారిని ఎవరినైన హతమార్చినావా? అని ప్రశ్నించెను. అనగా నేను ఈ మరణంను అవమానంగా భావించడం లేదని సమాధానమిచ్చెను. మరల అబూజహల్ మైదానం ఎవరి ఆధీనంలో ఉన్నది? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆధీనంలో ఉన్నదని సమాధానమిచ్చెను.

మరో కథనములో ఈ విధముగా గలదు. మరణించుటకు ముందు అబూజహల్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌తో ఇట్లనెను. నేను జీవితాంతం అతనికి అనగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విరోధిగా వ్యవహరించాను. నేడు కూడ అతని పట్ల తీవ్ర శత్రుత్వంను కల్గి యున్నాను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అతని తల నరికి, దానిని తీసుకొని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినపుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను అల్లాహ్ తఆలా దృష్టిలో ఇతర ప్రవక్తలందరి కంటే ఎక్కువ గౌరవము, మర్యాద కలిగి వున్నట్లే నా సమాజము కూడ అల్లాహ్ తఆలా దృష్టిలో ఇతర సమాజము లన్నింటి కంటే ఎక్కువ గౌరవము, మర్యాద కలిగి వున్నది. ఇదే విధంగా ఈ సమాజపు ఫిర్‌ఔన్ కూడ ఇతర సమాజముల ఫిర్‌ఔన్‌ల కంటే ఎక్కువ కఠినుడు, వ్యతిరేకుడు. ఎందుకనగా ఫిర్‌ఔన్ మరణానికి చేరుకున్నప్పుడు అతడిట్లనెను.

حَتّٰۤی اِذَاۤ اَدۡرَکَہُ الۡغَرَقُ ۙ قَالَ اٰمَنۡتُ اَنَّہٗ لَاۤ اِلٰہَ اِلَّا الَّذِیۡۤ اٰمَنَتۡ بِہٖ بَنُوۡۤا اِسۡرَآءِیۡلَ

(యూనుస్: 91) ఖుర్‌ఆన్ షరీఫ్‌లోని యూనుస్ అధ్యాయములో ఈ విధముగా ప్రస్తావించబడెను. అతడు మునిగిపోతుండగా నేను విశ్వసిస్తున్నాను అని ప్రకటించెను. అనగా ఇస్రాయీల్ సంతతి విశ్వసించిన అల్లాహ్ తఆలా తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని నేను విశ్వసించుచున్నానని ప్రకటించెను. కాని ఈ సమాజపు ఫిర్‌ఔన్ శత్రత్వుము, అవిశ్వాసములో చాలా ముందున్నాడు. మరణించు సమయంలో అబూజహల్ మాటలను విన్నచో అతని కఠినత్వం అర్థమవుతుంది. ఇదియే కాక ఇతర కథనములలో ఇలా గలదు. అనగా అబూజహల్ తలను చూడగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. الله الذی لا اله الا هو అనగా అల్లాహ్ తఆలా తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. ఇదే విధంగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు ఇట్లనిరి. الحمد لله الذی اعز الاسلام واهله అనగా అన్ని రకాల సంకీర్తనమునకు అల్లాహ్ తఆలాయే అర్హుడు. అతడే ఇస్లాం, దాని విశ్వాసులకు గౌరవము ప్రసాదించెను. అదే విధముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లు అనినట్లు కూడ కథనములో గలదు. నిశ్చయముగా ప్రతి జాతిలో ఒక ఫిర్‌ఔన్ వుండును. ఈ జాతిలో ఫిర్‌ఔన్‌గా అబూజహల్ యుండెను. అల్లాహ్ తఆలా అతణ్ణి ఎంతో ఘోరంగా హత్య చేయించెను.

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

(షరహా జర్ఖాని, అలల్ మవాహిబ్ అల్ లదున్యతుసంపుటి 2, పుట 297–298, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

హజ్రత్ మఆజ్ బిన్ అమర్ బిన్ జమూహ్ హజ్రత్ ఉస్మాన్ హయాంలో మృతి చెందిరి. (అల్ అసాబ ఫిత్తమీజు స్సహాబ, సంపుటి 6, పుట 114, మఅజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995)

ఖలీఫా బిన్ ఖయ్యాత్ ఇట్లు తెల్పిరి. ముఅజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్(రజి)కు బదర్ యుద్ధములో ఒక గాయము ఏర్పడినది. ఫలితముగా వారు హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలం వరకు అనారోగ్యముగానే ఉండిరి. తరువాత కాలంలో మదీనాలో మృతి చెందిరి. హజ్రత్ ఉస్మాన్(రజి) వారి(రజి) జనాజ నమాజ్ చదివించిరి. అలా వారు (రజి) జన్నతుల్ బఖీలో సమాధి చేయబడిరి. హజ్రత్ అబూ హురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మఆజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ ఎంతో మంచి వ్యక్తి. (అల్ ముస్తద్రికుల్ అలా సహిఅయిన్ లిల్ హాకిమి, సంపుటి 4, పుట 140–141, జికర్ మనాకిబ్ మఅజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) హదీస్ 5895–5897, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2002)

అల్లాహ్ వీరిపై వేలాది కరుణలు కురిపించుగాక! ఎందుకనగా వీరు అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ప్రేమలో లీనమై అతని ప్రీతిని పొందిరి.

నమాజ్ తర్వాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. అది గౌ॥ మలిక్ సుల్తాన్ హారూన్ ఖాన్ గారిది. వీరు ఇస్లామాబాద్‌లో 27 మార్చి తేదీన మృతి చెందిరి. اناللهوانااليهراجعون .వీరి పెద్ద కుమారులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తాలా గారి అల్లుడు కూడ. చిన్న కుమార్తేతో వివాహం జరిగింది. మలిక్ సుల్తాన్ హారూన్ ఖాన్ గారు జన్మత: అహ్మదీయులు. వీరి తండ్రి పేరు కర్నల్ మలిక్ సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారు. వీరి తండ్రిగారు 23 సం॥ల వయసులో 1923 సం॥లో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు హస్తమున బైఅత్ చేసి, తమ కుటుంబములో ఒక్కరే అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వీరి వివాహం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు స్వయముగా చౌద్రి ఫతహ్ ముహ్మద్ సాహెబ్ గారి కుమార్తే గౌ॥ ఆయిషా సిద్ధిఖా నివాసం సియాల్ గారితో జరిపించిరి. వీరి వంశం పంజాబ్‌లోనే గౌరవప్రదమైన వంశముగా, నవాబ్‌ల కుటుంబముగా పేరు గడించినది. పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన మలిక్ అమీర్ ముహమ్మద్ ఖాన్ గారు నవాబ్ కాలా బాగ్ పేరుతో ప్రసిద్ధి చెందారు. వీరు వీరి తండ్రిగారైన కర్నల్ మలిక్ సుల్తాన్ ముహమ్మద్ గారి పిన్నాన్న కుమారులు.వారి అల్లుని పేరు మలిక్ సుల్తాన్ సర్ఖోర్ ఖాన్. భారతదేశం, పాకిస్తాన్ కలిసి ఉన్న రోజులలో ఇంగ్లాండ్ పరిపాలన కొనసాగేది. వారు నవాబ్‌లు అయినందున చక్రవర్తి వద్ద వారికి ఒక ప్రత్యేక ఆస్థానం ఉండేది. వారికి వారి కుమారుడు మలిక్ సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ నాలుగు సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. వారు రాచరీకులైనప్పటికి వారిలో సజ్జనత్వం ఉట్టిపడేది. ధార్మికత వైపు ఆకర్షణ ఉండేది. వారిలో ఉన్నటువంటి ఈ నీతి వలనే అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించెను.

సుల్తాన్ హారున్ ఖాన్ గారి వివాహం జవాపడ్‌లో జీఎం గా ఉ ద్యోగం నిర్వర్తించుచున్న చౌద్రి అబ్దుల్ హమీద్ గారి కుమార్తే సబియ హమీద్ సాహిబ గారితో జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహు తాలా వారి వివాహం జరిపించినారు. చౌద్రి ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ (రజి) ఇంగ్లాండ్ మిషన్ స్థాపకులు, అక్కడి మొదటి ముబల్లిఘ్‌లు, వీరి వివాహ సమయంలో ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహు తాలా ఇలా ఉపన్యసించిరి. చౌద్రి ఫతహ్ ముహమ్మద్ సియాల్ (రజి) నా గౌరవ పెద్దలలో ఒకరు. వారి ఉపకారం నాపై చాలా గలదు. నా బాల్యంలో, నాకు అర్థం కాని వయస్సులో నన్ను తమ వెంట తీసుకొని వెళ్ళి నాకు ఎన్నో అనుభవాలను నేర్పించినారు. చౌద్రి ఫతహ్ ముహమ్మద్ సియాల్ (రజి)తో ఉండడం వలనే గ్రామీణ ప్రజల పట్ల నాలో దాగి ఉన్న అభిమానం బయటికి పొంగుకొచ్చినది. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (రహ్మ) ఇట్లనిరి. నేడు కూడ నేను ఒక గ్రామీణ వ్యక్తిని కలిసినచో నిర్మొహమాటంగా మాట్లాడ గలగడంలోనే నాకు సంతోషం కలుగును. నేను ఒక నగరవాసున్ని కలిసినప్పుడు ఆ ఆనందమును పొందలేను. ఎందుకనగా నగరవాసులు మొహమాటంను కల్గి ఉంటారు. వారిలో ఉన్నటు వంటి ఈ అలవాటు వలన మనం కూడ మనకు తెలియకుండానే మొహమాటంను ప్రదర్శిస్తుంటాము. మొత్తానికి నేడు నా ఆ ఉపకారి కుమార్తే కొడుకు మలిక్ సుల్తాన్ హారున్ ఖాన్ తండ్రి కర్నల్ సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారి వివాహం . నేను ఈ వివాహంను జరిపిస్తున్నాను. మరల హుజూర్ (రహ్మ) ఇట్లనిరి. ఏ విధముగానైతే మన పూర్వికులు నిష్పక్షపాతంగా, నిస్వార్థముగా దేవుని ధర్మమునకు సేవలందించినారో, అదే విధమైన నిష్పక్షపాత వైఖరితో, నిస్వార్థ దోరణితో తాగ్యాలు చేయు అదృష్టం వారి పిల్లలకు అందించాలని అల్లాహ్ తాలాతో మిత్రులు దుఆ చేయండి.

(ఖుత్బాతే నాసిర్, సంపుటి 10, పుట 437–440)

నేడు వారు మృతి చెందినందున ఈ ప్రస్తావన బయటికి వచ్చినది. కావున మలిక్ హారున్ గారి పిల్లలు కూడ అహ్మదియ్యత్ మరియు ఖిలాఫత్‌తో కేవలం అనుబంధమును కలిగి ఉండడమే కాకుండా పటిష్టం చేసుకొను భాగ్యము అల్లాహ్ తాలా వారికి ప్రసాదించును గాకా!. వారికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తేలు. నేను ముందుగా తెల్పినట్లు వారి పెద్ద కుమారుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ గారి చిన్న అల్లుడు.

వారు తమ ప్రాంత పేదవారికి, ప్రత్యేకించి సహాయంనకు అర్హులైన మహిళలకు చేయుతనిచ్చేవారు. వారి పట్ల చాలా గౌరవంగా వ్యవహరించేవారు. మలిక్ గారు ఉన్నంత కాలం మేము మా ప్రాంతంలో సురక్షితముగా ఉన్నామని, నేడు వారి మరణ వార్త విన్న తరువాత మాకు భయాందోళనలు కలుగుచున్నాయని ఆ ప్రాంత మహిళలు లేఖలు వ్రాసారు. అది అటక్ ప్రాంతం. శత్రువులు కూడ అధికముగా ఉన్నారు. కఠినపరులు కూడ ఆ ప్రాంతంలో అధికముగా ఉన్నారు. పేదవారికి ఎలాంటి హక్కులు లభించేవి కావు. అయినా కూడ అక్కడి వారు పెద్ద పెద్ద భూస్వాములుగా ఉండేవారు. చాలా గౌరవం గలవారు, పేదలకు సహాయమందించే వారు.

కెనడాలో ఉన్నటువంటి వారి సోదరి రాషిదహ్ సియాల్ గారిట్లనిరి. నా సోదరుడైన సుల్తాన్ హారూన్ ఖాన్ అనేక విశిష్టతలను కలిగి వుండెవారు. అహ్మదియ్యత్ పట్ల చాలా అభిమానము కలిగి వుండేవారు. ఖిలాఫత్ కొరకు ప్రాణత్యాగము చేయుటకు సిద్ధముగా యుండెను. మిత్రులకు నిజమైన స్నేహితుడు కాగా శత్రువులకు వణుకు పుట్టించేవారు. పేదలు, అనాథలకు సహాకారమందించేవారు. మరల వారిట్లనిరి. ఒకసారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ (రహ్మ) ఒక లేఖను నాకు ఇలా వ్రాసిరి. మీ తండ్రిగారు (కర్నల్ సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారు) అహ్మదియ్యత్ కొరకు ఒక పదునైన ఖడ్గం వంటివారు. మీ సోదరులలో కూడ ఈ లక్షణాలే కనిపిస్తున్నాయి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (రహ్మ) ఒకసారి వారితో ఇట్లనిరి. ఆ ప్రాంతంలో వారిపట్ల శత్రుత్వం అధికముగా ఉండేది. ఆ ప్రాంతంలో శత్రుత్వం కల్గి ఉండడం కూడ ఒక ఆనవాయితి. కొన్ని ఆస్తుల వలన కూడ శత్రుత్వం పెరుగుతుంది. ఆపై అహ్మదియ్యత్ వలన కూడ వారిపై శత్రుత్వం పెరిగింది. ఈ క్రమంలోనే హుజూర్ (రహ్మ) ఇట్లనిరి. తూటాలు వస్తాయి కాని ప్రక్కకు తొలిగిపోవును. ఇన్షా అల్లాహ్ మీకు ఏమి కాదు. ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (రహ్మ) గారి ఈ వాక్కు పూర్తి కావడం మేము మా కన్నులారా చూశాము. 1977లో ఫతహ్ జంగ్ పోలీస్ స్టేషన్ వద్ద వారిపై హత్యా ప్రయత్నం జరిగింది. మలిక్ సుల్తాన్ హారున్ గారిపై తూటాలు పేల్చారు. కాని అవి తల వెంట్రుకలను తగులుతూ బయటికి వెళ్ళిపోయాయి. వారికి ఎలాంటి చిన్న గాయం కూడ కాలేదు. అల్లాహ్ తాలా ఎంతో మహిమతో వారిని కాపాడెను. పేదలు, అనాథల కొరకు ఎంతో దయాగుణంను కల్గి ఉండేవారు. బలహీనులు,

నిస్సహాయులకు అండగా నిలిచేవారు.

వీరి పెద్ద సోదరులు మలిక్ సుల్తాన్ రషీద్ గారు ఇట్లనిరి. మా కుటుంబంలో మా తండ్రి తరువాత అసలైన నాయకుడు మా సోదరుడే. నేను అన్ని రకాలుగా ప్రయత్నించినప్పటికి జమాఅత్ పని ఏది ఉన్నను వారు ఎల్లప్పుడు నా కన్న ముందుగా అక్కడికి చేరుకునే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖలీఫాలు, జమాఅత్ పట్ల స్వచ్ఛమైన అభిమానంను కల్గి ఉండేవారు. 1974వ సం॥ నాటి పరిస్థితుల తరువాత నా ముందు వారితో ఒక ఉన్నత అధికారి ఇలా ప్రశ్నించెను. మీరు మీ హజ్రత్ గారి పట్ల ఎలాంటి విశ్వాసమును కల్గి ఉన్నారు?. పంజాబిలో వారు ఇట్లు సమాధానమిచ్చిరి. " లోహే వర్గా" అనగా ఖిలాఫత్ పట్లనాకు ఇనుము వలే విశ్వాసం పటిష్టముగా ఉన్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహ్ తాలా ప్రస్థానం చేయుచున్నప్పుడు వీరు కూడ కరాచి వరకు ప్రయాణం చేసారు. వారికి కూడ తోడుగా ప్రయాణించు భాగ్యము లభించింది. రషీద్ గారిట్లు వ్రాసిరి. నా వద్ద హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ (రహ్మ) లేఖలు భద్రముగా ఉన్నాయి. వాటిలో ఒక లేఖలో వారు (రహ్మ) ఇట్లు వ్రాసిరి. హుజూర్ (రహ్మ) వారిని ఒక చోట " అహ్మదియ్యత్ యొక్క జర్నల్" అని మరొక చోట "అహ్మదియ్యత్ కొరకు అభిమానం, ఉత్తేజంను కల్గిన పదునైన ఖడ్గం" అని పేర్కొనడం జరిగింది. మరల రషీద్ గారు వారి నవాఫిల్ మరియు ఖుర్ఆన్ పఠణమును గూర్చి ఇలా వ్రాసిరి. చాలా మందికి ఈ విషయం తక్కువగా తెలుసు. ఎందుకనగా ఎవరి ముందు కూడ వారు వీటిని గూర్చి ప్రస్తావించేవారు కాదు. కాని ఈ రెండు విషయాలను వారు క్రమం తప్పకుండా పాటించేవారు. వారి పెద్ద సోదరుడు ఇలా వ్రాసిరి. బహుశా నాకు కూడ తెలియకపోవచ్చును. ఒకవేళ నేను 2016లో చాలా తీవ్రమైన అనారోగ్యమునకు గురికాకున్నచో, మేమిద్దరం ఒకే చోట నాలుగు మాసాలు కలసి లేకున్నచో నాకు కూడ ఈ విషయం తెలిసేది కాదు. ఆ రోజులలో నేను లేవడం, కూర్చోవడం చేసేవాడిని కాదు. నాకు సపరిచర్యలు చేయుటకు నాతో పాటు నా గదిలోనే ఉండేవాడు. ఆ క్రమంలోనే నేను వారి నవాఫిల్‌ను, ఖుర్ఆన్ పఠణమును క్రమం తప్పకుండా చూసేవాడిని, ఆలకించేవాడిని. నా కొరకు ఒక సేవకున్ని నియమించమని కోరినా కూడ వినలేదు. నేను నీ వద్ద ఉన్న తరువాత మరొక సేవకుని అవసరం ఎందుకు అని అడిగేవారు.

మరల రషీద్ గారిట్లు వ్రాసిరి. ఎంతో ప్రయోజనకరమైన స్వభావం వారిది. 9, 10 పాఠశాలలను నిర్మించారు. ఒకవేళ వారికి ఆధాయం ఎప్పుడైన తక్కువగా వచ్చినచో వారు పాఠశాలలకు చెల్లించుటకై కూలి వారితో కలసి కూలి పనులు చేసేవారు. అంతేగాని నేను నవాబ్‌ల కుటుంబంలో పుట్టినాను, పెద్ద భూస్వామిని అనే ఆలోచనలు వారిలో కలిగేవి కావు.

వారి కుమార్తే మహ్‌మూదా సుల్తానా కాషిఫా ఇలా వ్రాసిరి. మా తండ్రి గారికి ఖిలాఫత్ పట్ల గల ప్రేమాభిమానాలు బహిర్గతమయ్యేవి. దేవునిపై పూర్తి విశ్వాసాన్ని కలిగి యుండాలనే పాఠం మా తండ్రిగారికి వారి తండ్రి గారి నుండి బాల్యంలోనే లభించింది. జీవితంలోని ప్రతి పనిని దుఆ ద్వారానే ప్రారంభించాలని తెలుసుకొనిరి. దుఆ లేకుంటే ఏమియు లేదు. అల్లాహ్ తాలాపై చాలా నమ్మకాన్ని కల్గి ఉండేవారు.ఎంతో ధైర్య సాహసాలను కల్గి ఉండేవారు. అల్లాహ్ తాలాతో గాకుండా మరెవరికి భయపడేవారు కాదు. ఎల్లప్పుడు మానవసేవలో నిమగ్నమై ఉండేవారు.

అదే విధముగా వారి కుమారుడు సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారు ఇలా తెల్పినారు. మా తండ్రిగారు చాల వరకు ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొనేవారు. 8 పాఠశాలలను నిర్మించారు, ఖబరస్తాన్ కొరకు భూమిని ఏర్పాటు చేశారు. 8 పాఠశాలలకు భూమిని ఇచ్చారు. అనేక మంది పేదలకు, అనాథలకు జీవనోపాధి కల్పించిరి. వారికి ఎల్లప్పుడు సహకారములు అందించేవారు.

అల్లాహ్ తఆలా వారిని కరుణించి, క్షమించుగాక! వారి సంతానము కూడ వారి పుణ్యములను కొనసాగించుచు, జమాఅత్, ఖిలాఫత్‌తో అనుసంధానమై వుండేటట్లు చేయుగాక! ✯ ✯ ✯

(11వ పేజి తరువాత చదువుము)

బెడిసికొట్టి యుద్ధ సన్నాహాలు జరుగుచున్నప్పుడు ఒక పక్షము శాంతిని కోరినచో ఆ ప్రతిపాదనను వ్యతిరేక పక్షము తప్పక అంగీకరించాలని అన్ఫాల్ అధ్యాయములోని 62వ సూక్తిలో సూచించెను. అల్లాహ్‌పై నమ్మకముంచుకోవలెను. ఇటువంటి స్థితిలో దాని ఉద్దేశము, వినమ్రత గురించి అనుమానించక శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ... అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ఏ జాతి శత్రుత్వము కూడ మిమ్ములను నీతి, నిజాయితితో కూడిన సూత్రముల నుండి దూరము చేయుటకు కారణము కాకూడదు. ఎంతటి కష్టతరమైన పరిస్థితులు ఎదురైనను న్యాయబద్ధమైన సూత్రములను పాటించాలని ఇస్లాం బోధించును. వాస్తవానికి న్యాయము ద్వారనే సంబంధములు మెరుగై యుద్ధ కారణాలను ముగించవచ్చును. ... శాంతి స్థాపన కొరకు ఒక మహా గొప్ప సూత్రము అల్ హుజురాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ప్రస్తావించబడెను. అనగా దేశములు లేదా పక్షముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ పక్షము ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు కృషి చేయవలెను. ఏకాభిప్రాయము కుదిరిన తరువాత ఏదేని పక్షము ఒప్పందమును ఉల్లఘించినచో ఇతర దేశములు కలిసి, అనివార్యమైనచో శక్తిని ఉపయోగించి కూడ క్రూరున్ని నివారించవలెను. కాని క్రూరుడు శాంతించగానే అనవసరముగా అతన్ని ఇబ్బంది పెట్టక ఒక స్వతంత్ర దేశము, సమాజము వలె అభివృద్ధి చెందనివ్వవలెను. నేటి కాలములో ఈ సూత్రము ప్రత్యేకంగా పెద్ద శక్తులు, ఐక్య రాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలకు ఎంతో ముఖ్యము. వారీ విషయములను పాటించినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయమును స్థాపించవచ్చును. అనవసర ఆందోళనలు వాటంతట అవే అంతమైపోవును". (ఖితాబ్ టోక్యో 2015)

మరల ఇట్లనిరి. "ఇస్లాం సూత్రానుసారము మొత్తం ప్రపంచమును సంఘటితం చేయుటకు మనము కృషి చేయువలెను. ఆర్థికంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. వ్యాపారము, లావా దేవీల పరంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. ప్రయాణము గరించి స్వతంత్రత, ప్రస్థానము గురించి ఏకాభిప్రాయము, కార్యాచరణ రూపొందించవలెను. అనగా విభేదముల బదులు ఐక్యత ఏర్పడేందుకు దేశములు పరస్పరం సహకరించుకోవలెను. ఇలా చేసినచో అతి త్వరలో ప్రస్తుత వివాదములు అంతమై వాటి బదులు శాంతి, పరస్పర గౌరవము ఏర్పడిటన్లు మీరు చూచెదరు. కాని న్యయబద్ధంగా వ్యవహరించుట, ప్రతి దేశము తన బాధ్యతను గ్రహించుట తప్పనిసరి". (ఐరోపా పార్లమెంట్‌తో ఉపన్యాసము 2012)

నేడు ప్రపంచములో శాంతి గురించి ఇస్లాం సూత్రములను ప్రవేశపెట్టి ప్రపంచమునకు సరియైన మార్గదర్శనము చేయు అనుగ్రహము ఎవరికైనా లభించుచున్నదంటే అది కేవలం అహ్మదియ్యా జమాఅత్ ఐదవ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గారికే లభించుచున్నది. వారు తమ దైవ ప్రసాదిత వివేకము, దూరదృష్టితో శాంతి స్థాపన కొరకు రాత్రింబవళ్లు కృషి చేయుచున్నారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాపత్ ద్వారనే భవిష్యత్తులో ప్రపంచములో శాంతి స్థాపించబడినట్లు ప్రపంచము చూడునని మా నమ్మకము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے　　جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار
اب اسی گلشن میں لوگو راحت و آرام ہے　　وقت ہے جلد آؤ اے آوارگانِ دشت خار

అనగా అగ్నియే కాని మహిమలు గల అల్లాహ్‌ను ప్రేమించువారందరు ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు. ఇక ఈ తోటలోనే ప్రజలకు సుఃఖ సంతోషాలు లభించును. ఓ మార్గభ్రష్టులారా! ఇంకా గడువు యున్నది. కనుక తొందరగా రాగలరు.

(గత సంచిక తరువాయి భాగం)

ఈ సంక్షోభము, దీని భయంకర ఫలితముల నుండి పదే పదే ప్రపంచ నాయకులను హెచ్చరించిరి. నేటికి నాలుగు సంవత్సరముల క్రితం 2012 సం॥ లో ప్రపంచ సంక్షోభము, అణు యుద్ధపు ప్రమాదముల గురించి తెలుపుటకు ప్రపంచ నాయకులకు ఉత్తరములు వ్రాసిరి. వీరిలో ఈరాన్, సవూది అరబ్, ఇస్రాయీల్, కెనడా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా, జర్మని నాయకులు కూడ యుండిరి. ఈ మార్గదర్శనము స్వార్థము కూడినది కాదు, భయముతో కాదు కేవలం ప్రజా శ్రేయస్సు, కరుణతో కూడినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. “నేను ఏ ఏ నాయకులకు ఉత్తరములు వ్రాసినానో, వారు ఉత్తరములకు ప్రాధాన్యతనిస్తారా లేదో నాకు తెలియదు. వారి ప్రతిస్పందన ఎలా యున్నా. ఖలీఫా, ప్రపంచములోని లక్షల మంది అహ్మదీయుల ఆధ్యాత్మిక మార్గదర్శకునిగా ప్రపంచ భయంకర స్థితి గురించి మనోభావాలు, అభిప్రాయలను వారికి తెలుపుటకు ప్రయత్నించినాను. నా స్వంత భయము వలన నేనీ మనోభావాలను తెలుపక కేవలం ప్రజల పట్ల నిస్వార్థ ఆప్యాయత వలన తెలిపినానని స్పష్టము కావలెను. ఈ ప్రజా ప్రేమను మానవజాతులందరికి దయామయులుగా పంపబడిన ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ప్రతి నిజమైన ముస్లింలో పుట్టించి, పెంచెను”. (పీస్ కాన్ఫరెన్స్ క్రీ.శ. 2012)

శ్రోతలారా! ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేకంగా సీరియా, ఇరాక్, యమన్ తీవ్ర క్లిష్ట పరిస్థితుల దృక్పథంలో రష్యా, అమెరికా జోక్యము వలన మూడవ ప్రపంచ యుద్ధము మన తలలపై రుద్దబడుచున్నదని తెలుస్తున్నది. రష్యా, అమెరికా, యూరప్, సవూదియ, ఈరాన్, ఇతర వివిధ అరబ్ దేశములు సీరియా వాసుల ఆపదను పూర్తిగా మరచిపోయి తమ తమ స్వార్థముల కొరకు ఏదో ఒక వర్గమునకు సహకరించుచున్న విషయము కూడ ఒక బహిరంగ వాస్తవమే. సీరియా గురించి మార్గదర్శనము చేయుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

“సీరియాలో ఏమి చేయవలెను ? హింస, దౌర్జన్యము కొనసాగుచున్నట్లు ప్రపంచము చూచినచో, సీరియా ప్రజలు సహాయము కొరకు అలమటించుచున్నచో పొరుగు దేశములు కలిసి ఆ హింస, దౌర్జన్యమును నివారించవలెను. తమ స్వంత, రహస్య లాభములను పొందుటకు ప్రయత్నించే బదులు స్థానిక ప్రజల శాంతి, సంతోషమును మాత్రమే దృష్టిలో యుంచుకోవలెను. సీరియా పరిస్థితులలో ఏ చర్యలు చేపట్టవచ్చునో ఈ మధ్యనే ఇస్రాయీలి అధ్యక్షులు షమ్వూన్ పీర్స్ గారొక వివేకవంతమైన అభిప్రాయమును వెల్లడించిరి. వారిట్లనిరి. ప్రభుత్వమును తొలగించేందుకు యూరప్ దేశముల జోక్యము బదులు ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యములో అరబ్ సైన్యముతో కూడిన శాంతి సైన్యము మాత్రమే పంపవలెను. ... ఇంకా వారిట్లనిరి. అరబ్ లీగ్ స్థానిక సంస్థ కూడ యున్నది. సీరియాలో న్యాయబద్ధమైన ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు అది క్రియాశీల పాత్ర పోషించవలెను. వివేకంతమైన విషయము లేదా అభిప్రాయము ఎక్కడి నుండి లభించినా తీసుకోవాలని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినారు. ... కాని శాంతి మార్గములో స్వయాన అరబ్ దేశములలో గల పూర్తి లేదా పాక్షిక అన్యాయము ఒక పెద్ద అడ్డంకిగా మారినది. వారు కనీసం తమ పౌరుల పట్ల న్యాయముతో వ్యవహరించనప్పుడు ఇతర దేశములలో ఎలా న్యాయమును స్థాపించగలరు”. (పీస్ కాన్ఫరెన్స్ 2013)

ఈ విశ్వవ్యాప్త సంక్షోభ ఫలితము ఎలా యుండుననే విషయాన్ని స్పష్టమైప పదాలలో హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి. “ప్రపంచము ఎంతో వేగంగా ఒక ప్రపంచ యుద్ధము వైపు పరుగెడుచున్నదని నేను ఎన్నో సంవత్సరముల నుండి హెచ్చరించుచున్నాను. ... ఈ యుద్ధమును నివారించుటకు ఇప్పటికి మన దగ్గర కొంత సమయము గలదని నేను భావించుచున్నాను. నేనింతకు ముందు చెప్పినట్లు తమ స్వార్థములను వీడి నీతి, నిజాయితితో వ్యవహరించుటయే దీని పరిష్కారము. ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక, ఇతర మార్గముల ద్వార సహాయమును నిలుపుదల చేయవలసిన అవసరమున్నదని గట్టిగా చెప్పినాను. కాని ఈ కోణంలో పూర్తిగా కృషి చేయబడుచున్నదని చెప్పలేము. ఇప్పుడే వాల్ స్ట్రీట్ జనరల్‌లో ఒక నివేదిక ప్రచురితమైనది. చాలా భారీ మోతాదులో ఇరాక్ కేంద్ర బ్యాంక్ నుండి వేలంలో దాయిష్ డాలర్లను పొందుచున్నది. ఈ డాలర్లు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నుండి నేరుగా ఇరాక్ చేరుచున్నవి. .... ఇదే విధముగా వివిధ దర్గములు చమురు కొనుగోలు చేయడమే కాక తుదకు ప్రభుత్వములు కూడ దాయిష్ నుండి చమురు కొనుగోలు చేయుచున్నట్లు అందరికి తెలిసిన విషయమే. ఈ వ్యాపారము ఎందుకు ఆగలేదు ? ఇటువంటి వ్యాపారము గురించి కఠినమైన ఆంక్షలు ఎందుకు విధించలేదు ? నూనె కొనుగోలు చేసేటప్పుడు ప్రవర్తనల సూత్రములను విస్మరించుచున్నారని అర్థమగుచున్నది”. (పీస్ కాన్ఫరెన్స్ 2016)

గౌ॥ శ్రోతలారా! ప్రస్తుత భయంకరమైన పరిస్థితులు చాలా వేగంగా మూడవ ప్రపంచ యుద్ధమును ఆహ్వానించుచున్నాయని గత అనేక సంవత్సరముల నుండి హుజూరె అన్వర్ ప్రపంచానికి సూచించుచున్నారు. ఇప్పుడైతే ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధము వైపు వెలుచున్నదని వివిధ సైన్య, రాజకీయ నాయకులు కూడ అంగీకరించుచున్నారు. సీరియాలో భూ సైన్యమును దింపడం మూడవ ప్రపంచ యుద్ధమునకు కారణము కావచ్చునని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రష్యా హెచ్చరించినది. ఇంగ్లాండ్ పత్రికలు కూడ ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధమును ప్రస్తావించుచున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధమును నివారించుటకు హుజూరె అన్వర్ ఇచ్చిన సలహాలలో చాలా ముఖ్యమైనది ఏమనగా ఇస్లామీయ సూత్రముల అనుసారము ప్రపంచములో న్యాయము, నిజాయితిని స్థాపించుట. నీతి, నిజాయితిని ఎలా స్థాపించాలి, ఇస్లాం దీని గురించి ఎటువంటి పరిష్కారమును చూపినది అను విషయమును హుజూరె అన్వర్ గత సంవత్సరం జాపాన్ పర్యటన సందర్భంగా టోక్యోలో చేసిన ఉపన్యాసములో ఇస్లాం ఈ మారగ్దర్శక సూత్రములను ప్రస్తావించినారు.

“భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సహజ వనరులను ఆక్రమించుటకు యుద్ధము చేయుట ఎట్టి పరిస్థితిలో సమంజసము కాదని ఇస్లాం బోధించును. యుద్ధ కాలములో నేరమును బట్టి శిక్ష యుండవలెను, కాని హద్దులు దాటకూడదని అన్నహ్ల్ అధ్యాయములోని 127వ సూక్తిలో పవిత్ర ఖుర్‌ఆన్ తెలిపెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనము పాటించుట అధిక మేలైన విషయమని పవిత్ర ఖుర్‌ఆన్ సూచించెను. ఇంకా రెండు దేశముల మధ్య సంబంధములు (10వ పుటలో చదువుము)

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ਖ਼ਾਦੀਯਾਨ

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 4. Thursday, 09 MAY 2019 Issue No. 19**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

## యుద్ధమును గూర్చి ఇస్లాం బోధనలు:-

ఇస్లాం ధర్మము మధ్యే మార్గాన్ని అవలంభించమని బోధించును. అది మూసా (అ) ప్రవక్త వలే దౌర్జన్యముగా ఒక దేశముపై దాడి చేసి ఆ జాతిని హతమార్చుమని బోధించదు. లేక ఈ కాలములో మార్పుకు గురి అయిన క్రైస్తవ మతం వలే బాహాటంగా " ఒక చెంప మీద కొట్టినచో రెండవ చెంప కూడ త్రిప్పుము" అని నేర్పడం లేదు. అంతేగాకా మీ వస్త్రములను అమ్ముకొని ఖడ్గము కొనవలెనని కూడ అనుచరులకు సూచించదు. ఇస్లాం ధర్మము కేవలం స్వభావమునకు అనువైన శాంతి, సంధి స్థాపనకు మూలమగు బోధనను ప్రవేశపెట్టును. అదే మనగా నీవు ఎవరిపై దాడి చేయకుము. కాని నీపై ఎవరైన దాడి చేసినప్పుడు ఎదుర్కొననిచో ఉపద్రవము పెరిగి, శాంతి భద్రతలకు విఘాతం కలుగునని భావించినచో దాడికి సమాధానమివ్వుము. ఈ బోధనతో మాత్రమే ప్రపంచములో శాంతి భద్రతల స్థాపన సాధ్యమవుతుంది. ఈ బోధనను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాటించి చూపిరి. మక్కాలో వారు వరసగా బాధలను అనుభవించిరి. కాని యుద్ధమునకు మాత్రం సంకల్పించలేదు. వారు (స) మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు శత్రువు వారిని వెంటాడెను. శత్రువు దౌర్జన్యమునకు పాల్పడుచూ ఇస్లాంను అంతమొందించ వలెనని కోరినందులకు నీతి, నిజాయితిని స్థాపించుటకు శత్రవువును ఎదురించమని అల్లాహ్ వారిని ఆదేశించెను.

పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విషయమును గురించి అవతరించిన వివిధ ఆదేశములు ఇలా గలవు.

1) అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ని అల్ హాజ్‌లో ఈ విధముగా తెలిపెను.

أُذِنَ لِلَّذِيْنَ يُقٰتَلُوْنَ بِأَنَّهُمْ ظُلِمُوْا ۭ
وَإِنَّ اللّٰهَ عَلٰى نَصْرِهِمْ لَقَدِيْرٌ ۙ﴿٤٠﴾
الَّذِيْنَ أُخْرِجُوْا مِنْ دِيَارِهِمْ بِغَيْرِ حَقٍّ
إِلَّآ أَنْ يَّقُوْلُوْا رَبُّنَا اللّٰهُ ۭ وَلَوْلَا دَفْعُ اللّٰهِ
النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ لَّهُدِّمَتْ
صَوَامِعُ وَبِيَعٌ وَّصَلَوٰتٌ وَّمَسٰجِدُ
يُذْكَرُ فِيْهَا اسْمُ اللّٰهِ كَثِيْرًا ۭ وَلَيَنْصُرَنَّ
اللّٰهُ مَنْ يَّنْصُرُهٗ ۭ إِنَّ اللّٰهَ لَقَوِيٌّ عَزِيْزٌ ﴿٤١﴾

الَّذِيْنَ إِنْ مَّكَّنّٰهُمْ فِي الْأَرْضِ
أَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَأَمَرُوْا
بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ ۭ
وَلِلّٰهِ عَاقِبَةُ الْأُمُوْرِ ﴿٤٢﴾

అనగా వీరి (ముస్లిముల) పై దౌర్జన్యము చేయబడెను. శత్రవు ఈ ముస్లిములతె యుద్ధము మొదలు పెట్టెను. అందుకే వారికి నేడు యుద్ధము చేయు అనుమతి ఇవ్వబడుచున్నది. నిశ్చయముగా అల్లాహ్ వారి సహాయమునకు పూర్తి అధికారము గలవాడు. ఈ ముస్లిములకు యుద్ధము చేయబడు అనుమతి ఇవ్వబడు చున్నది. ఎందుకనగా వారిని వారి గృహాల నుండి అన్యాయముగా వెడలగొట్టబడెను. వారి నేరమేమనగా (ఇది నేరమైనచో) వారు కేవలం అల్లాహ్ మా ప్రభువు అని ప్రకటించిరి. వారిలో కొందరిని ఇతర కొందరితో అల్లాహ్ వైపు నుండి డీకొనునట్లు చేయక పోయినచో సన్యాస గృహాలు, చర్చీలు, యూదుల ఆరాధనా మందిరములు, మస్జిద్‌లు తరుచుగా అల్లాహ్ నామమును స్తుతించునవి నాశనము చేయబడి యుండేవి. (ప్రపంచములో మత సామరస్యమును రక్షించుటకు పీడిత జాతులకు వ్యతిరేకముగా శత్రువు యుద్ధ ప్రకటన చేసినప్పుడు అల్లాహ్ యుద్ధము చేయుటకు అనుమతించును) నిశ్చయముగా అల్లాహ్ ధర్మమునకు సహాయము చేయువారికి అల్లాహ్ కూడ తప్పక సహాయమును అందించును. నిశ్చయముగా అల్లాహ్ గొప్ప బలవంతుడు. సర్వశక్తి మంతుడు. అల్లాహ్ వీరికి కూడ సహాయపడును. ఎవరికైతే భూమిపై మేము వైభవము ప్రసాదించినచో వారు ప్రార్థన (నమాజ్) స్థిరపర్చుదురు. పేదలకు దానము (జకాత్) చేయుదురు. సత్కర్మలకు ఆదేశింతురు. దుష్కర్మల నుండి ఆపుదురు. అన్ని జగడముల అంతము అల్లాహ్ కోరిన విధముగానే పూర్తి అగును.

ముస్లిములకు యుద్ధము చేయు అనుమతించుటకు అవతరించిన ఈ సూక్తులలో ఇట్లు తెలుపబడెను. ఒక జాతి సుదీర్ఘ కాలము వరకు ఇతర జాతుల ద్వారా హింసకు గురైనప్పుడు, అకారణముగా క్రూరమైన జాతి దానికి విరుద్ధముగా యుద్ధము చేయుము, పీడిత జాతి ధార్మిక స్వేచ్ఛను కల్పించువలెను. అల్లాహ్ దానికి విజయము అందించినప్పుడు సర్వ మతాలకు రక్షణ కల్పించవలెను. పుణ్యక్షేత్రాలను గౌరవించుట దాని భాధ్యత. ఈ విజయము వలన వారు శక్తి, గర్వమును ప్రదర్శించకూడదు. పేదల సహాయము, దేశ సమగ్ర ప్రగతి, అశాంతి, పీడనము దూరము చేయుటకు తమ శక్తులను ఉపయోగించవలెను. ఇది ఎంతో సంక్షిప్తమైన సంపూర్ణమైన బోధన. ముస్లిములకు యుద్ధము చేయు అనుమతి ఇవ్వబడిన కారణము కూడ ఇందులో తెలుపబడెను. బలవంతపు యుద్ధము ఇస్లాంలో నిషేదము కావున వారిప్పుడు విధిలేని పరిస్థితిలోనే యుద్ధము చేయుదురు. ఇస్లాం విజయము సాధించునని ఆరంభములోనే తెలుపబడిన విషయమును గమనించవలెను. విజయము లభించిన తరువాత తమ జేబులు నింపుకోవడం, తమ ఆర్థిక స్థితిని మెరుగు పర్చుకోవడం కాకుండా నిరుపేదలకు సహాయం, శాంతి స్థాపన, పీడనమును పారద్రోలుటకు , సమాజము, జాతి, దేశ ఉన్నతికి కృషి చేయు లక్ష్యముతోనే వారు కృషి చేయువలెనని సూచించబడెను.

2) మరల అల్లాహ్ తాలా ఈ విధహుగా నుడివెను. (అల్ బఖరహ్: 191-194)

అనగా మీతో యుద్దము చేయుచున్న వారితో అల్లాహ్ కొరకే యుద్ధము చేయుము. అందులో మీ స్వంత కోపము, స్వార్థము లేని విధముగా యుద్ధము చేయుము. జాగ్రత్త! యుద్ధములో కూడ హింసాత్మక సరళిని అవలంభించకుము. నిశ్చయముగా అల్లాహ్ దుర్జనులను ప్రేమించడు. (అన్యాయ యుద్ధమునకు తలపడిన వారు) మీరు వారితో యుద్ధము వలన ఎదురు పడినప్పుడు వారితో మీరు యుద్ధము చేయుము. కాని ఒకరిద్దరు కలసినచో వారిపై దాడి చేసి బలవంతముగా వారిని హతమార్చకుము. యుద్ధము కొరకు వారు మిమ్ములను వెళ్ళుటకు బలవంతము పెట్టిరి. కావున మీరు కూడ వారికి యుద్ధ చాలెంజ్ ఇవ్వవచ్చును. హత్య, యుద్ధము, ధార్మిక విషయంలో ఒకరిని బాధకు గురి చేయుట ఎక్కువ ప్రమాదకరమైన నేరము. కావున ఈ పద్దతిని అవలంభించకుము. ఎందుకనగా ఇది అధర్మల కార్యము.

(రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz